


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 26 జూన్ 2025 పేజీలు 11


## రోడ్డు ప్రమాద బాధితులకు

# నగదు రహిత చికిత్స పథకం 2025

- కేంద్ర మంత్రి గడ్కరీకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు
- ప్రమాదం జరిగిన వారం రోజుల్లోపు ఒక్కో బాధితుడికి 1.5 లక్షల ఆర్థిక పరిమితి వరకు నగదు రహిత చికిత్స
- ఆయుష్మాన్ భారత్ పిఎం జేపివై కింద ఎంప్యానల్ అయిన ప్రతి ఆసుపత్రిలో పథకం వర్తింపు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 162 ప్రకారం భారత ప్రభుత్వం "రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం, 2025"ను ప్రారంభించింది. ఈ పథకం తెలంగాణ లో అమలు పై రవాణా, పోలీస్, హెల్త్, ఇన్సూరెన్స్, ఎన్ ఐ సి , విభాగాల అధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్ లో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకంలో ప్రధానమైన అంశాలు : రోడ్డు ప్రమాదాల బాధితులకు, వారి బీమా స్థితితో సంబంధం లేకుండా, ప్రమాదం జరిగిన మొదటి 7 రోజుల్లోపు, ఒక్కో బాధితుడికి 1.5 లక్షల ఆర్థిక పరిమితి వరకు తక్షణ మరియు నగదు రహిత వైద్య చికిత్స అందించడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం వర్తించే వారు రోడ్డు ప్రమాద బాధితుడు ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు ఆసుపత్రిలో చేరాల్సి ఉంటుంది. ఆయుష్మాన్ భారత్

మిగతా 2లో

## 'తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అసిస్టెంట్ కేర్ టేకర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి'

### ధర్నాకు సంఘీభావం తెలిపిన ఆర్.కృష్ణయ్య




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అసిస్టెంట్ కేర్ టేకర్స్ (అగనెస్ట్ వార్డెన్) ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్దగల ధర్నా చౌక్‌లో ధర్నా జరిగింది. అసిస్టెంట్ కేర్ టేకర్స్‌గా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో నియమింబడిన 263మంది ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. హాస్టల్‌లో పిల్లల రక్షణ, శుభ్రత,ఆరోగ్యం ,భద్రత కోసం రాత్రిపగలు శ్రమ అనుకోకుండా తాము పనిచేస్తున్నామని ఉద్యోగులు తెలిపారు. గత 2 నెలల నుండి తమను ఏకారణం చూపకుండా, ఎలాంటి లిఖిత నోటీసులు లేకుండా నోటిమాటతో అధికారులు తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. జేఏసీ అధ్యక్షుడు జయందర్, ప్రధానకార్యదర్శి బి.కరుణాకర్,కోశాధికారి బి.రాజు, ఉపాధ్యక్షులు నర్సింగరావు.ప్రచార కార్యదర్శి వి.మల్లేశ్,కార్యదర్శి ఎన్.రాజు ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హాజరై ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. గురుకుల పాఠశాలల విద్యార్థులు సుమారు 9లక్షల 50వేలమందికి సేవలు అందించిన అసిస్టెంట్ కేర్ టేకర్స్ ను అర్ధాంతరంగా తొలగించడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యుడు ఆర్ .కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేసారు. గురుకుల పిల్లలను తమ సొంత బిడ్డల్లా చూసుకున్న కేర్ టేకర్స్‌ను ఏ ప్రాతిపదికన తొలగించారో ప్రభుత్వ అధికారుల సమా ధానం చెప్పాలని, తొలగించిన ఉద్యోగు లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆర్. కృష్ణయ్య కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి

మిగతా 2లో

### నేడు గోల్కొండ కోటలో

## బోనాల ఉత్సవాలు ప్రారంభం

- వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శరవేగంగా ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా అధికారులు
- గోల్కొండ కోటలో తొలి బోనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి –ఆలయ కమిటీ చైర్మన్ కె. చంటిబాబు
- ఆలయ ప్రాంగణాన్ని దేదీవ్యమానంగా తీర్చిదిద్దిన ఆలయ ట్రస్టు బోర్డు – భారీ ఎత్తున పోలీసు బలగాల మొహరింపు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీజగదాంబిక మహాంకాళి అమ్మవారి బోనాలు ఈనెల 26వ తేది గురువారంనుంచి ప్రారంభం అయి,జూలై. 24వ తేదిన అమ్మవారి బోనాలు ముగుస్తాయి.

# మొహర్రం ఏర్పాట్లపై సమావేశం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మొహర్రం నెలలో ఆషురా (10వ) రోజున షియా ముస్లింలు ఇమామ్ హుస్సేన్,అతని అనుచరుల మరణాన్ని స్మరించుకుంటూ సంతాపం వ్యక్తం చేసే మొహర్రం పండుగను నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం సాలార్‌జంగ్ మ్యూజియంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో షియా కమ్యూనిటీ మత పెద్దలు,ఇతర సభ్యులు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా భద్రత,ట్రాఫిక్ ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా నగర సి.వి. ఆనంద్ అందరి అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ మొహర్రం బీబీకా ఆలం ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులందరు సమన్వయంతో పోలీసు శాఖ ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టిందన్నారు. సంతాప సూచకంగా మాతం ఊరేగింపు నిర్వహిస్తారని, ఈ ఊరేగింపులో వేలాది మంది షియా ముస్లింలు పాల్గొంటారన్నారు. మాతం ఊరేగింపు డబీర్‌పురాలోని బీబీ కా ఆలం నుంచి ప్రారంభంఅయి,ఏత్తేబార్ చౌక్, కోటల అలీజా, పంజేశా,

మిగతా 2లో

# పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

**● నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ● 62 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత**




జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని, రాష్ట్రంలో మరో 10 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఢోకా లేదని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ (జంగయ్య)యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని వీఆర్‌ఓ (తహసిల్ మీటింగ్ హాల్ ) కార్యలయంలో కమిషనర్ ఎన్ వసంత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కమిషనర్ వసంతతో క లిసి 62 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కోన్నారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయన్నారు. బేస్మేట్ నిర్మాణం కాగానే రూ. 1లక్ష, గోడలు పూర్తికాగానే రూ. లక్ష 25వేలు, స్లాబ్ వెయగానే రూ. లక్ష 75వేలు, మిగిలిన పనులు పూర్తి కాగానే రూ. లక్ష నగదును అందిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు అథారిటీ జిల్లా సభ్యులు బీమిడి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, మాజీ మేయర్ దొంతగాని శాంతిగౌడ్, మాజీ కార్పోరేటర్లు కారింగుల నిహారికగౌడ్, కుతాడి సాయి, రాజ్‌కుమార్, పల్లపు రవి, అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్, సీనియర్ నాయకులు కల్లెపల్లి సదానంద్, కాయిత రాజుయాదవ్, కోటేష్‌గౌడ్, మనోధర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, రాజుగౌడ్, విజయ్,కొత్తకొండ వేణు, గౌస్, శిల్పిసత్యనారయణ, నాయకులు బూడిద వెంకటేష్, గజ్వేల్ శంకర్, రఫిక్, దయాకర్‌చారి, విజయ్‌రాయ్, అనంతలక్ష్మి, బొబ్బిలి మంజుల, సునిత తదితరులు పాల్గోన్నారు.

# సాహితీమూర్తులకు 'సాహితీకిరణం' పుర స్కారాలు ప్రదానం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సాహితీకిరణం సాహిత్యపత్రిక,సంస్థ 16వ వార్షికోత్సవం త్యాగరాయగానసభ లో ఘనంగా జరిగింది.తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారు డా.కేవీరమణాచారి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. సాహితీకిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి,గానసభ అధ్యక్షుడు కళావీఎస్ జనార్ధనమూర్తి,నేటినిజం సంపాదకులు బైసాదేవదాసు,కవయిత్రి కేతవరపు రాజ్యశ్రీ, సాహితీకిరణం వ్యవస్థాపకులు, సంపాదకులు పొత్తూరి సుబ్బారావు,వ్యాఖ్యాన కళాప్రవీణ పెద్దూరి వెంకటదాసు, 'వంశీ'రామరాజు -అతిథులుగా హాజరయ్యారు. 1.డా.పింగళి జగన్నాథరావు స్మారక సాహిత్యపురస్కారాన్ని వీవీసత్యప్రసాద్‌కు ప్రదానం చేసారు. 2.సిరిగాద నర్సయ్య స్మారక సాహిత్యపురస్కారాన్ని కవి ఎన్వీ రఘువీర్ ప్రతాప్‌కు ప్రదానం చేసారు. 3.సిరిగాద బాలమ్మ సాహిత్యపురస్కారాన్ని కవయిత్రి శిష్ట్లా.మాధవికి ప్రదానం చేసారు. 4.గట్టుపల్లి చెంచురామారావు స్మారక సాహిత్యపురస్కారాన్ని కవి రఘుశ్రీకి ప్రదానం చేసారు. పురస్కార గ్రహీతలను సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు. అర్చన నృత్యనికేతన్ నాట్యగురువు అర్చన గుత్తి శిష్యబృందం-ఆరోహిగుత్తి, ఆద్యగుత్తి,వరుణవి,అవ్యక్తలు చేసిన కూచిపూడి నృత్యం సమ్మోహనంగా సాగింది. సాహితీకిరణం మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి, వీవీరాఘవరెడ్డి(సలహాదారులు) కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. సాహితీకిరణం చేస్తున్న సాహితీసేవను డా.కేవీ ప్రశంసించారు.పురస్కార గ్రహీతలను, పురస్కార ప్రదాతలను డా.కేవీ అభినందించారు.




# రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం 2025

**మొదటి పేజీ తరువాయి :**

పీఎం-జయ్ కింద ఎంప్యానెల్ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందించబడుతుంది. ఎన్ హెచ్ఏ ద్వారా నియమించబడిన ఇతర సౌకర్యాలు కలిగి ఉంటాయి. ప్రమాద బాధితుడి వివరాలు సజావుగా డేటా మార్పిడి కోసం ఈ - దార్ (ఎలక్ట్రానిక్ వివరణాత్మక ప్రమాద నివేదిక) మరియు టి ఎం ఎస్ (లావాదేవీ నిర్వహణ వ్యవస్థ) ద్వారా అమలు చేయబడుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని సమీపంలోని నియమించబడిన ఆసుపత్రికి తీసుకువెళ్ళవచ్చు. ఈ - దార్ ఐడి %d% టిఎంఎస్ రోగి రిజిస్ట్రేషన్ ఎంటర్ చేస్తారు.అత్యవసర చికిత్స వెంటనే ప్రారంభమవుతుంది. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఎవరైనా ప్రమాదం గురించి 112 హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. బాధితుడిని సమీపంలోని నియమించబడిన ఆసుపత్రికి తరలించడానికి 108 అంబులెన్స్ పంపించబడుతుంది.

అక్కడి నుండి బాధితుడిని నాన్-డిజిగ్నేటెడ్ ఆసుపత్రికి తీసుకెళ్తే వెంటనే ప్రాథమిక చికిత్స అందించబడుతుంది. తరువాత సమీపంలోని ఎన్ప్యానెల్ ఆసుపత్రికి బదిలీ చేయబడుతుంది.మోటార్ వెహికిల్ ఆక్సిడెంట్ ఫండ్ నుండి ఈ క్లెయిమ్ అమౌంట్ సెటిల్ చేయబడుతుంది. బీమా చేయబడిన మరియు బీమా చేయని/"హిట్ అండ్ రన్" వాహనాలకు ప్రత్యేక ఖాతాలు ద్వారా క్లెయిమ్ సెటిల్ చేయబడుతుంది.పోలీసులు రోడ్డు ప్రమాద సమాచారం వస్తే వెంటనే స్పందించాలి. ప్రమాద వివరాలను ఈ - దార్ లో నమోదు చేయాలి. ఈ - దార్ రోగి ఐడి ని రూపొందించి షేర్ చేయాలి. 24 గంటల్లోపు ప్రమాద చట్టబద్ధతను ధృవీకరించాలి ప్రమాద ధృవీకరణ ఆధారంగా క్లెయిమ్ అర్హతను ఆమోదించాలి. ఆసుపత్రులు డబ్బులు చెల్లింపు తో సంబంధం లేకుండా తక్షణ చికిత్స అందించాలి. డిశ్చార్జ్ అయిన తర్వాత సంబంధిత రాష్ట్ర ఆరోగ్య సంస్థ ( ఎస్ హెచ్ ఏ )కి క్లెయిమ్ ఫారమ్‌లను సమర్పించాలి.ట్రాకింగ్ మరియు మ్యాపింగ్ కోసం ఈ - డీఏఆర్ మరియు టి ఎం ఎస్ వ్యవస్థలతో సహకరించాలి.జిల్లా స్థాయిలో అమలును జిల్లా మేజిస్ట్రేట్/కలెక్టర్ పర్యవేక్షిస్తారు. పోలీసులు, ఆసుపత్రుల అత్యవసర సేవల మధ్య సమన్వయం చేసుకోవాలి. ఆసుపత్రులు సమర్పించిన క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయాలి.రాష్ట్ర మరియు జిల్లా రోడ్డు భద్రతా కమిటీలు పథకం అమలు మరియు పనితీరును పర్యవేక్షించాలి. ఫిర్యాదులను జిల్లా స్థాయి ఫిర్యాదు అధికారికి దాఖలు చేయవచ్చు.రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి వరకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుల హెల్ప్‌లైన్: 14555 ( ఎన్ హెచ్ఏ ) కి చేయవచ్చు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలి. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం తీసుకొచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఎవరు చనిపోకుండా ఉండడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. దీనిపై కింద స్థాయి పోలీస్ అధికారులకు ఇతర విభాగాల అధికారులకు సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పథకం విజయవంతం కావడానికి రవాణా ,పోలీస్ ,హెల్త్ ,ఇన్సూరెన్స్, ఎన్‌ఐసి విభాగాలు కలిసి జిల్లా ,రాష్ట్ర స్థాయిలో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇస్తే తమ మీద కేసులు అవుతాయనే భయం ఉండేదని అది అపోహ మాత్రమే అని తెలిపారు. ప్రమాదాలు జరగగానే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమీక్షా సమావేశంలో రోడ్డు ప్రమాద బాధితులకు వెంటనే చికిత్స అందించేలా అన్ని సౌకర్యాలతో మరిన్ని ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో ఈ పథకం పై అవగాహన కల్పించాలని డీజీపీ జితేందర్ ను ఆదేశించారు. మన జీవితంలో రోడ్డు ప్రమాదాల నుండి ఒక ప్రాణం రక్షించిన గొప్ప సంతృప్తి ఇస్తుందని ఇది ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఇది సామాజిక బాధ్యతగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. ఈ పథకం పై సమాచార ప్రసార శాఖ ప్రత్యేక కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. పేదల్లో పేదలను రక్షించడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ పథకం విజయవంతం కావడానికి అన్ని విభాగాల అధికారులు ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. సమీక్షా సమావేశంలో డీజీపీ జితేందర్ ,అహ్మద్ నదీమ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, క్రిస్టినా జడ్ చొంగ్తు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫర్ ప్రిన్సిపల్ సెక్రటరీ, షాట్ చైర్మన్ శివసేన రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జేటిసి లు, యూనిసెఫ్, ఎన్‌ఐసి ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మొహర్రం ఏర్పాట్లపై సమావేశం

**మొదటి పేజీ తరువాయి :**మీరాలంమండి, చార్మినార్, గుల్జర్‌హౌజ్, పురానీహవేలీ,దారుషిఫా మీదుగా వెళ్ళి, చివరగా చాదర్‌ఘాట్‌లోని మజీద్ ఏ ఇలాహి వద్ద ఊరేగింపు ముగుస్తుందన్నారు. జూలై,6వ తేదిన లేదా జూలై,7వ తేదిన నెల వంక కనిపిస్తుందని, దాని ప్రకారం మొహర్రంను నిర్వహిస్తారన్నారు. మొహర్రం సంతాప ఊరేగింపులో పాల్గొనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన వాహన పార్కింగ్ సదుపాయం కల్పిస్తామని, ట్రాఫిక్‌ను దారి మళ్ళింపు చర్యలుకూడ చేపడతామన్నారు. ఈ ఊరేగింపులో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్,షీ టీమ్,ప్రత్యేక పోలీసు బలగాలను,నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల క్రైమ్ పోలీసులను మోహరిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. ఈ మాతం ఊరేగింపుకు వచ్చే ఏనుగుకు మంచి విశ్రాంతి లభించేలా ఊరేగింపుకు రెండు,మూడు రోజుల ముందే దానిని తీసుకురావాలని ఆయన సూచించారు. ఊరేగింపు సమయంలో ప్రజలు ఏనుగువద్ద రాకుండా చుట్టు సురక్షిత స్థలం ఉండేలా చూస్తూ ఊరేగింపు సాగాలన్నారు. సీనియర్ అధికారులు ఊరేగింపును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారని,ఊరేగింపు మార్గాన్ని సి.సి. కెమెరాలద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్,నుంచి అన్ని శాఖల అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తుంటారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి.,సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్,ఐ.టి.,సెల్ ,ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హసన్ , ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్, మీర్ జుల్ఫేకర్ అలీతోపాటు మత పెద్దలు మౌలానా నిస్సార్ హుస్సేన్, నజఫ్ అలీ షేఖ్,,ముస్తఫా మర్కజీ అంజుమన్,సయ్యుత్తుల్లా హుస్సేన్,బోర్డు చైర్మన్,బల్దియా అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## 'తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అసిస్టెంట్ కేర్ టేకర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి'

**మొదటి పేజీ తరువాయి :** వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, ఉద్యోగాలు ఇవ్వడం అటుంచి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసారు. అసిస్టెంట్ కేర్‌టేకర్స్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విధుల్లోకి తీసుకోవడమే గాక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వేతనం పెంచాలని కోరారు. ఉదయం 4గం.ల నుండి రాత్రి 8గం.లవరకు డ్యూటీ చేస్తున్నట్లు ఉద్యోగులు తెలిపారు. డబుల్ పీజీ చేసినవారు. బీఈడీ చేసిన వారు కూడా ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తమను తొలగించడానికి ఏవైనా రాజకీయ కారణాలు ఉన్నాయా?అని తమకు రాజకీయాలతో సంబంధం లేదని విద్యార్థుల సంక్షేమమే తమ లక్ష్యమని ఉద్యోగులు తెలిపారు. తమకు ఉద్యోగభద్రత కల్పించాలని, తక్షణమే తొలగించిన ఉద్యోగులందరిని విధుల్లోకి తీసుకుని ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. తమను విధుల్లోకి చేరేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరారు.సెక్రటరీ డా.అలుగు వర్షిని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రఘు,అనుపమ,ఈశ్వర్ ,నాగమణి తదితరులు ధర్నాలో మాట్లాడారు.

## ఆధ్యాత్మిక చింతన ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుంది

### స్వామి సాక్షి రూపానంద



నల్లకుంట, మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక చింతన ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని స్వామి సాక్షి రూపానంద పేర్కొన్నారు. చిన్మయమిషన్, చిన్మయ సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నల్లకుంటలోని శంకరమఠం ప్రాంగణంలో ఆయన శ్రీ మద్భగవద్గీత 15వ అధ్యాయం లోని పురుషోత్తమ ప్రాప్తి యోగం పై ప్రవచించారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు ప్రవచన ప్రియులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతుంది.

## సృష్టి, స్థితి, లయలకు అధిదేవత అమ్మవారు : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : సృష్టి, స్థితి, లయలకు అధిదేవత అయిన త్రిమూ ర్తులకు శక్తిని ప్రసాదించే మూలశక్తి స్వరూపిణి అయిన అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ తెలిపారు. బుధవారం మహారాష్ట్ర కొల్హాపూర్ శక్తిపీఠం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, నాయకులు ఆకుల అశోక్, క్యాసారం చంద్రశేఖర్, యాదగిరి, తిరుమలేష్, ఏరోళ్ళ యాదగిరి, మండల లింగం గౌడ్, ఇంద్రసేన, మాదాస్ నరేష్, శ్రీశైలం యాదవ్, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్విన్ అనే ప్రత్యేక క్యాన్సర్ సపోర్ట్ గ్రూప్‌ను ప్రారంభించిన అపోలోది



హైదరాబాద్, మేజర్ న్యూస్: జాతీయ క్యాన్సర్ సర్వైవర్స్ మాసాన్ని పురస్కరించుకొని, అపోలో క్యాన్సర్ సెంటర్స్ తమ తొలి ప్రోత్సాహక కార్యక్రమంగా 'కాన్విన్' అనే ప్రత్యేక క్యాన్సర్ సపోర్ట్ గ్రూప్‌ను బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా క్యాన్సర్ సర్వైవర్స్, రోగులు వారి కుటుంబ సభ్యులు ఒకే వేదికపై చేరి తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు, పరస్పర మద్దతు అందించుకుంటారు. తన కథను పంచుకుంటూ, మిస్టర్ రామ బ్రహ్మం, స్వరపేటిక క్యాన్సర్ నుండి ప్రాణాలతో బయటపడిన వ్యక్తి ఇలా పేర్కొన్నారు, "నాకు స్వరపేటిక క్యాన్సర్ అని నిర్ధారణ అయ్యి ఇప్పటికే రెండు దశాబ్దాలు దాటిపోయాయి. ఈ ప్రయాణం ఎప్పుడూ సులభంగా సాగలేదు గానీ, సకాలంలో లభించిన వైద్యసహాయం, అలాగే నా అచంచలమైన విశ్వాసమే నన్ను ముందుకు నడిపించాయి. నేను నా స్వరాన్ని కోల్పోయినప్పటికీ, దీర్ఘకాలిక ప్రయత్నంతో దాన్ని మళ్లీ తెచ్చుకున్నాను. ఇప్పటికీ నాకు గుర్తుంది ం మనుగడ అనేది కేవలం కాలాన్ని తిప్పుకోవడం మాత్రమే కాదు. జీవితాన్ని ప్రతి రోజూ ప్రయోజనంతో, బలంతో, కృతజ్ఞతతో జీవించడమే నిజమైన విజయం. మిస్టర్ ఉమేష్, బుకల్ మ్యూకోసా క్యాన్సర్ సర్వైవర్ మాట్లాడుతూ, బుకల్ మ్యూకోసా క్యాన్సర్‌ను ఎదుర్కోవడం ఒక కఠినమైన దెబ్బ, కానీ అది నన్ను నిశ్శబ్దం చేయనివ్వకూడదని నేను నిశ్చయించుకున్నాను. సకాలంలో లభించిన చికిత్స, నా కుటుంబం, వైద్య బృందం సహకారం, ముఖ్యంగా నా అంతర్లీనమైన సంకల్ప శక్తితో నేను నొప్పి, భయం, అనిశ్చితిని ఎదుర్కొన్నాను. నేను మాట్లాడేది కేవలం మాటలతో కాదుమనుగడ శక్తితో, ఆశ శక్తితో మాట్లాడుతున్నాను. ప్రతి శ్వాస, ప్రతి వాక్యం ఇప్పుడు ఒక విజయగాథ. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ దినేష్ మాధవన్, ప్రెసిడెంట్, గ్రూప్ ఆంకాలజీ %ట% ఇంటర్నేషనల్, అపోలో హాస్పిటల్స్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్ ఇలా అన్నారు, "క్యాన్సర్‌తో నేటి పోరాటం కేవలం ఆధునిక చికిత్సల పరిమితిలోనే ఉండదు, అది భావోద్వేగ స్థిరత్వం, మానవీయ అనుబంధం గురించి కూడా. కాన్విన్ వంటి కార్యక్రమాలు వీటి మధ్య ఉన్న ఖాళీలను పూరిస్తాయి.

అపోలో క్యాన్సర్ సెంటర్లలో, వైద్యం అనేది కేవలం చికిత్సకే పరిమితమై ఉండకూడదని మేము ఎప్పుడూ నమ్ముతాం, కాన్విన్ ద్వారా, మేము ధైర్యాన్ని పంచుకునే, స్వరాలకు వేదిక కల్పించే, సానుకూల కథలు వైద్యానికి మానసిక మద్దతుగా మారే ఓ సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో ముందడుగు వేస్తున్నాము. అని డాక్టర్ రవీంద్ర బాబు, డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్, అపోలో హాస్పిటల్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, క్యాన్సర్ విజేతలు తమ జీవన ప్రయాణాలను వైద్యం, న్యాయవాదం మరియు సామాజిక అనుబంధానికి రూపమిచ్చేలా పంచుకునేందుకు, వారికి మార్గనిర్దేశం చేసే ప్రొఫెషనల్ స్టోరీ టెల్లర్స్ కూడా పాల్గొన్నారు. కథ చెప్పడం అనేది బాధకు అర్థాన్ని అందించే సాధనం. ఇది వ్యక్తిగతంగా సాగిన నిశ్శబ్ద యుద్ధాలను భాగస్వామ్య జ్ఞానంగా మార్చగలదు," "ఈ విజేతలు కేవలం తమ అనుభవాలను పంచుకుంటున్న వారు మాత్రమే కాదు %-% క్యాన్సర్‌తో, అలాగే జీవితంతో ఎలా ముందుకు సాగాలో చెబుతున్నారు. ప్రతి ఒక్కరి గొంతులో నిజాయితీ, నొప్పి, ఆత్మవిశ్వాసం కలగలిపి ఉన్నాయి," అని క్యాన్సర్ విజేతలకు మార్గనిర్దేశం చేసిన కథకురాలు మరియు విద్యావేత్త లలిత శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆంకాలజిస్టులు పాల్గొని, అన్ని వయస్సులవారిలో ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించడం, అలాగే అధునాతన చికిత్సా విధానాల ద్వారా క్యాన్సర్ మనుగడ రేట్లు గణనీయంగా మెరుగుపడ్డాయని హైలైట్ చేశారు. చికిత్స కేవలం శారీరకంగా కాకుండా మానసిక పునరుద్ధరణలోనూ సమగ్రంగా ఉండాలి అని వారు ప్రత్యేకంగా పేర్కొన్నారు.

# పేదల వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం ఎల్‌ఓసి


**- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : పేద మహిళ చికిత్స కు అండగా నిలిచారు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. బేగంపేట లోని వికార్ నగర్ కు చెందిన అబేదా బేగం గుండె సంబంధిత సమస్యతో బాధపడుతుంది. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు స్టంట్ లను అమార్చాలని సూచించారు. దీంతో కార్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఆమె కుమారుడు ఆఫ్రోజ్ తన తల్లి చికిత్స కోసం సహాయం అందించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆశ్రయించారు. ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి1.15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరైంది. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో ఆఫ్రోజ్ కు ఆర్థిక సహాయం మంజూరు పత్రం ( ఎల్‌ఓసి ) ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీహరి, శేఖర్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

# వందేళ్ల చరిత్ర గల ఆలయం ఏడుపాయల వనదుర్గామాత ఆలయం

**: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణలో ప్రసి ద్ధి గాంచిన వందేళ్ల చరిత్ర గల ఆలయం ఏడు పాయల వనదుర్గామాత ఆల యమని, త్రిమూ ర్తులకు అతీతమైన శక్తి అని, సమస్త సృష్టికి మూల మని ఎమ్మెల్సీ శంబీ, పూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఏడుపాయల దుర్గాభవాని అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, పోలీస్ గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌతంనగర్ డివిజన్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గ్రేటర్ కమిషనర్ ఆదేశాల మేరకు వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం మల్కాజిగిరి సర్కిల్ ఆధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్య క్రమం జరిగింది. భవానీనగర్, వాణినగర్ తదితర ప్రాంతాలలో చేపట్టిన ఈ కార్యక్ర మంలో శానిటేషన్ సిబ్బందితో పాటుగా గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాముయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా వాడవాడలా తిరిగి పారిశు ధ్యంపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ళలోని చెత్తను రోడ్లు, ఖాళీ స్థలాలో పడేయకుండా ఉదయమే మీ ఇంటికి వచ్చే జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటో, రిక్షా కార్మికులకు అందజేయా లని, దీంతో పాటు వారికి నెలకు వంద రూపాయలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారాన్ని వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాము యాదవ్, శాని టేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా' క్రీడలలో దిల్ సుఖ్ నగర్ నారాయణ స్కూల్ విద్యార్థినికి జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : చదువుతో పాటు క్రీడల్లో రాణించిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని దిల్ సుఖ్ నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సభలో, 'ఖేలో ఇండియా – వూషు' జాతీయ స్థాయి క్రీడల్లో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థిని మాలోత్ మెహశ్రీని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల్లో శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. పాఠశాల చదువుతో పాటు క్రీడలలో మెలకువలు నేర్చుకుంటే వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు" అని పేర్కొన్నారు. మాలోత్ మెహశ్రీ ప్రతిభ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ అభినందన కార్యక్రమంలో స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవిప్రసాద్, ఏఓ రామ్ రాజ్, ఏడీ అశోక్ కుమార్, పీఈటీ గోపి తదితరులు పాల్గొని మాలోత్ మెహశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

**ఆలయ కమిటీ సభ్యులు**




మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్‌లోని ఇజ్జత్‌నగర్ కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసి వేరే విగ్రహాన్ని పెట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జరిగిన సంఘటనపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉన్న శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు ఈ విగ్రహాన్ని ధ్వంసం చేశారని అన్నారు. గత 30 సంవత్సరాల క్రితం దళితులు ప్రతిష్ట చేసిన విగ్రహం ఉండకూడదనే ఉద్దేశంతోనే విగ్రహాన్ని ధ్వంసం చేసి కొత్త విగ్రహాన్ని పెట్టామని ఆ ఇద్దరు వ్యక్తులు చెప్పారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విచారణ చేపట్టిన పోలీసులు ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

# డిమాండ్లను పరిష్కరించండి

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 25): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ పరిధిలో గల వెంకటేశ్వర హాచరీస్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. తమకు దక్కాల్సిన హక్కుల కోసం గత తొమ్మిది రోజులుగా పరిశ్రమ ఎదుట దర్నా చేపడుతున్నా పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోతున్నారు. కార్మికుల సమస్యలపై గత ఏడాది నిరసన తెలిపితే నామమాత్రపు హామీలు ఇచ్చి యాజమాన్యం నేటి వరకు వాటి ని పూర్తి చేయలేదన్నారు. ప్రతి ఏడాది కనీసం రు.300 సర్వీస్ బెనిఫిట్స్ పెంపు, 25శాతం ఇంక్రిమెంట్, ఐదేళ్లకు ఒకసారి గ్రేడ్ చేంజ్ వంటి డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చే శారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు 15 నుండి 30 ఏళ్ల సర్వీసు ఉన్నా ఒక్కరికి కూడా న్యాయం జరగడం లేదన్నారు. శాంతియుతంగా పరిశ్రమ ముందు దర్నా చేస్తుంటే యాజమాన్యం తమను పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లపై పరిశ్రమ యాజమాన్యం కాలయాపన చేయకుండా వెంటనే స్పందించాలని లేని పక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

SUMMONS
IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT AT: HAYATHNGAR
O.S. No.423 OF 2025

Between:
1. Sri. Gurnam Singh S/o. Late Teja Singh, , R/o. H.No.B-175, Near HUDA Complex, Phase-I, Vanasthalipuram, Ranga Reddy District, 2. Smt. Balvinder Kaur Balvinder Singh Bhullar W/o. Sri. Balvinder Singh Bhullar & D/o. Sri. Gurnam Singh, R/o. Near Ambedkar Hospital, Room No.2434, Chawl No.137, Tagore Nagar, Gr. No.7, Vikhroli East, Mumbai, Maharashtra. Represented by her brother - Special Power of Attorney Holder - Sri Gurvinder Singh S/o. Gurnam Singh (Plaintiff No.3) vide Special Power of Attorney dated 25.04.2025.
3. Sri. Gurvinder Singh S/o. Gurnam Singh, R/o. H.No.B-175, Near HUDA Complex, Phase-I, Vanasthalipuram, Ranga Reddy District, 4. Smt. Karam Jeet Kour Birdi W/o. Late Surender Singh Birdi, 5. Sri. Jaspreet Singh Birdi S/o. Late Surender Singh Birdi, 6. Ms. Amar Preet Kaur D/o. Late Surender Singh Birdi, 7. Daljeet Singh Birdi S/o. Late Surender Singh Bird.
All Plaintiffs 4 to 7 are all , R/o. H.No.6-1-175, Vanasthalipuram, Hayathnagar, Ranga Reddy District, Telangana. Pincode: 500070
....Plaintiffs
And
1. TheTahsildar, Hayathnagar Revenue Mandal Hayathnagar, R R District, Telangana
2. All Concerned. ...Defendants
To,
All Concerned
WHEREAS the Plaintiffs have filed the suit for declaration to declare them legal heirs of deceased Smt. Charanjit Kaur alias Charanjeet Koer W/o. Gurnam Singh, for legal status purpose.You All Concerned are hereby summoned to appear in person or by pleader on 11.07.2025 at 10:30 O'clock in the forenoon before the Hon'ble Court, with your objection and documents, if any. Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.
//BY ORDER OF THE COURT //
M/s. GIRIJA SHANKAR SHARMA
B.Com., LLB., PGDCLIPR, Advocate
Flat No.501, 5th Floor, 14-1-399, Aghapura, Hyderabad. TG, Phone: 9848033429

IN THE COURT OF THE X-JUNIOR CIVIL JUDGE. CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. NO. 1596 OF 2025

Between:-
I. Mrs.Sunitha Borra W/o. Late Daynad Reddy Borra A/o. 68 yrs. R./o. 1-2-213/I, Gaganmaha, MCH Ward Lane. Domalguda. Himayathnagar, Hyderabad - 500029
2. Dheeraj Reddy Borra S/o. Late Dayanad Reddy Borra A/o. 45 yrs. R/o. 1-2-213/1, Gaganmaha, MCH Ward Lane, Domalguda. Himayath nagar, Hyderabad - 500029
3. Abinav Reddy Borra S/o. Late Dayanand Reddy Borra A/o. 39 yrs. R/o. 1-2-213/1, Gaganmaha, MCH Ward Lane, Domalguda. Himayath nagar, Hyderabad - 500029
.... Plaintiffs
And
1. The Tahsildar - Quthbullapur Mandal, Medchal - Malkajgiri District. 2. All Concerned. .... Defendants
To
The above named Plaintiffs have filed the above Original Suit bearing O.S. No. 1596 OF 2025 on the file of the HON'BLE COURT OF THE X-JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD for Declaration of Legal Heirs. Please take notice that the above O.S. is stands posted to 15-07-2025 for your appearance and in case of default to appear in person or through Counsel, the above suit will be heard and determined accordingly.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- ADAPA V SUBBARAYUDU
ADAPA LAKSHMIKANTAM, Advocates
FINNLEX LAW LIP
#403, 4th Floor, Aaltos A&M Trade center, Himayat Nagar Hyderabad-29
Ph. No.-9908099555

# విద్యా హక్కు చట్టం అమలు చేయండి

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్



హైదరాబాద్: రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని, అధిక ఫీజుల వసూళ్లను నియంత్రిచాలని, విద్యా హక్కు చట్టం తక్షణమే అమలు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుసింద్ర రావ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తు న్నారని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులతోపాటు డొనేషన్లు, వార్షిక ఫీజులు, స్కూల్ డ్రెస్లు, పుస్తకాలు వంటివి బలవంతంగా అంటగట్టి దోపిడీకి గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని తీవ్ర ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. సకాలంలో ఫీజులు చెల్లించలేకపోతే స్కూళ్ల నుంచి వెళ్లగొ ట్టడం, హాల్ టికెట్లు, టీసీలు ఇవ్వక పోవడం వంటి దుర్మార్గపు చర్యల కు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా హక్కు చట్టం సమర్థవంతంగా ఎందుకు అమలు చేయడంలేదని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని, విద్య హక్కు చట్టం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ దిలీప్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వంటెపాక శ్రవణ్ కుమార్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్, ముచర్ల మల్లేశ్, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రామగళ్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు మాధగోని సత్యం, ప్రవీణ్, మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిపిజె శ్రీధరన్ తదితరులు పాల్గొన్నారు.

# 26+1 కులాలను మళ్ళీ బీసి జాబితాలో చేర్చాలని వినతి

జీడిమెట్ల మేజర్ న్యూస్ : బీసి జాబితా నుండి తొలగించిన 26+1 ఉప కులాలను మళ్ళీ బీసి జాబితాలో చేర్చాలని 26+1 ఉపకులాల అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కోరారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద 26౦1 ఉపకులాల అసోసియేషన్ సభ్యులు కలిశారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసి జాబితా నుండి తొలగించిన 26+1 ఉప కులాలను మళ్ళీ బీసి జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బీసీ జాబితాలో చేర్చేలా కృషి చెయ్యాలని కోరారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు కూడ ఈ సమావేశంలో పాల్గొని గత బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఈ సమస్యలు పట్ల వివరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 26+1 ఉప కులాలను బీసీ జాబితా నుండి తొలగించి తీవ్ర అన్యాయం చేసిందాన్నారు. 2014 నుండి ఆ కులాల కుటుంబల విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో 11 సంవత్సరాలు కోల్పోయిన రిజర్వేషన్ బాధ్యత వహించాల్సింది ఎవరని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన మాట నిలపెడుతారని, ఈ సమస్య పట్ల ముఖ్యమంత్రితో కలిసి మాట్లాడి న్యాయం జరుగేలా ప్రయత్నం చేస్తామని హామీ



ఇచ్చారు. అణగారిన వర్గాల ఆపద్బాంధవుడు, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కోసం బీసీ ప్రజల అభ్యున్నతి కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల, జన గణన చేసిన మొట్టమొదటి నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపకుల అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంపాపేటలో ఘనంగా అమావాస్య అన్నదాన కార్యక్రమం

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆలయ డైరెక్టర్ పూల నాగరాజు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్ట్ చైర్మన్ దండేటికర్ భగవత్ జి ఆధ్వర్యంలో చంపపేట్ నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ దేవాలయ ఆవరణలో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురాతన చరిత్ర కలిగిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయ డైరెక్టర్ పూల నాగరాజు విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. భగవత్ జి ఆధ్వర్యంలో 26 నెలలుగా విజయవంతంగా అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షనీయమని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి సహకరించడం కూడా అభినందనీయ మని, అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమమే నిర్వహించకుండా, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం కూడా హర్షనీయమని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండేటికార్ భగవత్ జి తో పాటు ట్రస్టు ప్రతినిధులు రవి ముదిరాజ్,తింగ్లీకర్ రాజేష్, సామ మహేశ్వర్ రెడ్డి, తిలక్ రాజ్, ఆడేళ్ల రాజా ఘనసాల చింటూ,వెంకటేష్,బి సుశీల్ కుమార్, సంతోష్ లడ్డ, అండే కార్ వెంకటేష్,జమాల్పూర్ శివ, పీఠం ప్రదీప్, సిల్వేరు అనిల్, అవినాష్ రెడ్డి,శానవాజ్ హుస్సేన్, సాయికుమార్, ఘనసాల మురళి, భానుక రమేష్, బోయినాల అనిల్ కుమార్, కాంటే కారు విటల్, జి, జమాల్పూర్ హరిలాల్, కర్నాటి మనోహర్, ఆడోళ్ళ సంపత్, ఇటికల సాయికుమార్, ఆనగల జగదీష్, శ్రీను నాయక్, సంతోష్ రెడ్డి, శ్రీరామ్, రాదే కుమార్, గుర్రం పావని, చందు, వేణుగోపాల్ రెడ్డి, సంతోష్ కుమార్, సంజు కుమార్, తిప్పిరెడ్డి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొమ్ము ధనిక భూ స్వాములకు వెళ్తుంది

### ధనిక భూ స్వాములకు లాభం చేస్తున్న రైతు భరోసా

### 5 వేల కోట్ల రైతు భరోసా నిధులు దుర్వినియోగం

### బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను దుర్వినియోగం చేస్తుందని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. రాష్ట్రంలో మొత్తం 70 లక్షల మంది రైతులు ఉన్నారని, ఒక కోటి 46 లక్షల ఎకరముల భూములను సాగు చేస్తున్నారన్నారు. ఎకరానికి 6 వేల చొప్పున మొత్తం తొమ్మిది వేల కోట్లు అవుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వంద ఎకరాలు ఉన్న ధనికులకు రైతు బంధు పేరుతో సంవత్సరానికి 5 వేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన తరువాత వందల ఎకరాలు ఉన్న ధనిక భూ స్వాములకు రైతు భరోసా ఇచ్చి ఐదు వేల కోట్ల రూపాయల పేదల సొమ్మును ధనిక భూస్వాములకు ప్రభుత్వం అప్పచెబుతుందన్నారు. ఐదు ఎకరాల భూమి ఉన్న వారికే రైతు భరోసా పరిమితం చేయాలన్నారు. మొత్తం 80 శాతం రైతులకు ఒక కోటి ఆరు లక్షల ఎకరాలకు 6400 కోట్ల రూపాయలు 63 లక్షల రైతులకు రైతు భరోసా నిధులు ఉపయోగపడతాయన్నారు. ధనిక రైతులకు రైతు భరోసా ఇవ్వడం వల్ల రాష్ట్ర ఖజానాపై సంవత్సరానికి 5 వేల కోట్ల భారం అవుతుందని అజయ్‌కుమార్ వివ రించారు. ఈ ఐదు వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలోని 100 నియోజకవర్గాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేసుకొని పేదలకు ఉచిత వైద్యం అందించవచ్చని తెలిపారు. రెండో సంవత్సరంలో 5 వేల కోట్ల రూపాయలు విద్య కోసం గురుకుల పాఠశాలలకు పక్కా భవనాల ఏర్పాటుకు ఉపయోగపడుతుందని, ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆలోచన చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# యాంటీ డ్రగ్ ఆవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. విజయ్ శ్రీనివాస్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి బజార్‌ఘాట్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా యాంటీ-డ్రగ్ ఆవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. విజయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యాంటీ -డ్రగ్ నిర్మూలనకు పాటుపడాలని, ఏమాత్రం డ్రగ్స్‌కు అలవాటుపడితే,వారి బంగారు భవిష్యత్తు అంతా నాశనం అవుతుందని,డ్రగ్స్‌పట్ల విద్యార్థులందరు అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా డ్రగ్స్‌ను సేవిస్తే,తమకుగాని, కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తం,కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి,పలువురు లెక్చరర్లతోపాటు 150 మంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 'సారిపల్లి' పుట్టినరోజు వేడుకలు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃయువకళావాహిని ఆధ్వర్యంలో 'సాంస్కృతిక బంధు' సారిపల్లి కొండలరావు 85వ పుట్టినరోజు వేడుకలు సారిపల్లి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.సంస్థ అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ, హమీద్,భాగిశాస్త్రి,సంజయ్ భరద్వాజ్,సంధ్యావర్షిణి, వీవీరాఘవరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సారిపల్లిని ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేసారు.ఆంగ్లంలో ప్రత్యేకంగా సన్మాన పత్రాన్ని రాసి అందించారు. పలు కళాసంస్థల ప్రతినిధులు,కళాకారులు సారిపల్లిని కల్సి శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి.. పేదల ఆరోగ్య పెన్నిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి.. పేదల ఆరోగ్య పెన్నిధి అని, వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం చేయడంతో ఈ పథకం వరంలా మారిందని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. 125 గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన జి.తిరుపతి రావు, 129 సూరారం డివిజన్ షాపూర్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన సి.దేవి చరణ్, 131 కుత్బుల్లాపూర్ డివిజన్ జి.సంతోషిలు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 7 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం ఆయా డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పేద ప్రజల బాంధవులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నార్లకంటి శ్యామ్, లక్ష్మణ్, కుంట వేణు, విజయ్ హరీష్ , శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 27న విశ్వ ప్రభువు జగన్నాథుని రథయాత్ర

### - కూకట్ పల్లి కేంద్రంగా లక్షలాదిగా తరలిరండి - ప్రభుజీ మహా శృంగ దాస్ వెల్లడి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అత్యంత శుభకరమైన, ఆధ్యాత్మిక వేడుక విశ్వ ప్రభువు జగన్నాథుని గొప్ప కమనీయమైన రథయాత్ర ఈ నెల 27న అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) కుకుట్ పల్లి లో మహా వైభవంగా నిర్వహిస్తుందని ఇస్కాన్ కూకట్పల్లి అధ్యక్షులు ప్రభుజీ మహా శృంగ దాస్ తెలిపారు. ఈ మేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, దేశోద్ధారక భవన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు అంజనీ కుమార్ అగర్వాల్, తెలంగాణ గుజరాతి సమాజ్ అధ్యక్షులు జాస్మాత్ పటేల్, ఇస్కాన్ కుకుట్ పల్లి సమన్వయకర్త ఏం. శ్రీవాణి, ఇస్కాన్ రష్యా ప్రతినిధి ఒక్సానా లతోకలసి ప్రభుజీ మహా శృంగ దాస్ మాట్లాడారు .ప్రతి సంవత్సరం అత్యంత దివ్యమైన పండుగగా జగన్నాథ రథయాత్ర ప్రపంచమంతా నిర్వహించబడుతుందని అన్నారు. 1976లో ఇస్కాన్ భారతదేశం వెలుపల శాన్ ఫ్రాన్సిస్కో మహానగరంలో వీధుల వెంబడి మొదటి రథయాత్ర ఉత్సవాన్ని నిర్వహించిందని గుర్తు చేసారు. గర్భగుడి వెలుపల అరుదుగా కనిపించే ప్రభువు జగన్నాథుడు, సుభద్ర మరియు బలదేవుడు ప్రజలను ఆశీర్వదించడానికి ఆలయం నుండి బయటకు వస్తారని చెప్పారు. ఈ సందర్భంగా జగన్నాథుని రథ యాత్ర మహా వైభవంగా జరుగుతుందని, జగన్నాథుని రథోత్సవాన్నిచూసేందుకు భక్తులు దేశం నలుమూలల నుండీ వేల సంఖ్యలో తరలివస్తారని, రథోత్సవం చూట్టానికి రెండు కళ్ళూ చాలవని అన్నారు. హైదర్ నగర్, మైసమ్మ ఆలయం నుండి మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమై నిజాం పెట్, జె.ఎన్.టి.యు, కె.పి.హెచ్.బి, వివేకానంద్ నగర్, బాలానగర్




మెట్రో స్టేషన్ వీధుల గుండా రాత్రి 8.00 గంటలకు మెట్రో గార్డెన్ వద్ద భక్తులకు మహాప్రసాద వితరణతో ముగుస్తుందని వెల్లడించారు. ఎమ్మెల్యే లు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణ రావు, మాజీ ఎమ్మెల్యే పైన శ్రీశైలం గౌడ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ పవిత్రమైన రథయాత్ర లో లక్షలాదిమంది భక్తులు పాల్గొని జగన్నాథుని ఆశీర్వాదాలను పొందాలని ప్రభుజీ ఆయన కోరారు. అనంతరం అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ. ఈ రథయాత్ర ముగింపు అనంతరం సికింద్రాబాద్, బాలంరాయి, క్లాసిక్ గార్డెన్స్ లో కోలాట, గర్భ నృత్యాలు, భజనలు, కీర్తనలు ప్రదర్శింపబడతాయని అన్నారు. భక్తులందరూ అధికసంఖ్యలో పాల్గొని జగన్నాథుని ఆశీర్వచనాలు పొందాలని వారు కోరారు.

## విశ్వ చారిటీ అవార్డుతో అరుణ వుత్తలూరుకి ఘన సన్మానం




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రఖ్యాత యోగా గురువు మరియు ఈవాల్యుయేటర్ అరుణ వుత్తలూరు కి గ్లోబల్ యోగా హెల్త్కేర్ ఐకాన్ అవార్డు 2025 లభించింది. ఈ పురస్కారం గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండేషన్ మరియు మోర్డ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఓ ఘన కార్యక్రమంలో ప్రదానం చేయబడింది. ఈ అవార్డు కార్యక్రమం, హైదరాబాద్లోని వాసవి సేవా కేంద్రమ్ జరిగింది. యోగా, ఆరోగ్య పరిరక్షణ రంగాల్లో విశేష సేవలందించిన వ్యక్తులను గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. యోగాను జీవనశైలిగా, ఆరోగ్యానికి మార్గంగా ప్రజల మధ్య ప్రాచుర్యం కలిగించడంలో అరుణ అంకితభావం, ఉత్తమ బోధనా నైపుణ్యం, సేవా తత్వంకు గాను ఈ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమం ఎస్హెచ్ఆరోగ్య కేర్ సిస్టమ్స్, మోర్డ్ మద్దతుతో ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యనిర్వాహకులు, యోగా నిపుణులను గౌరవించేందుకు ప్రారంభించిన గ్లోబల్ ఇనిషియేటివ్లో భాగంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో ప్రముఖులు, వెల్నెస్ నిపుణులు, సంఘ నాయకులు పాల్గొన్నారు. పురస్కారం స్వీకరించిన అనంతరం అరుణ గారు ఆభార వ్యక్తం చేసి, శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం యోగాను విస్తృతంగా ప్రచారం చేయాలనే తన సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ఈ అవార్డు, యోగా, హొలిస్టిక్ హెల్త్ రంగాల్లో అరుణ వుత్తలూరు గారి ప్రేరణాత్మక ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది.

# అన్నదానం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మూడు సంవత్సరాలు గా, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, గాంధీనగర్ వారి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున నిర్వహిస్తూ వస్తున్న అన్నదాన కార్యక్రమం గాంధీనగర్ డివిజన్ లోని మాధవరావు లేన్, పంచముఖి కిరణ జనరల్ స్టోర్స్ వద్ద జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గారు పాల్గొని అమావాస్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.కార్పొరేటర్ పావని పాల్గొన్నారు. వారితో పాటు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి రాజు దేశ్పాండే ప్రేమ్ గాంధీ గారు, కేశవ్ గురు స్వామి పాల్గొన్నారు.

## జలమండలిలో ఐఎన్టీయూసీ కంగార్ యూనియన్ ప్రచారం వేగం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టీయూసీకి చెందిన కంగార్ యూనియన్ ప్రచార వేగం పెంచింది. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, కార్మికుల మద్దతు కూడగట్టే దిశగా యూనియన్ నేతలు బహుళ ప్రాంతాల్లో చురుగ్గా పర్యటిస్తున్నారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్, మారేడ్పల్లి, వాటర్ వర్క్స్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రచారంలో జలమండలి కంగార్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. సురేష్బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామరాజు తదితరులు పాల్గొన్నారు. కార్మికులను కలిసి ఓట్ల కోసం కోరారు. యూనియన్ నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ, “కార్మికుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడిన చరిత్ర ఉంది. దేశవ్యాప్తంగా ఐఎన్టీయూసీ చేసిన ఉద్యమాలు వలన అనేక సమస్యలకు పరిష్కారం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలనకు నిదర్శనం. కార్మికుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం,” అని పేర్కొన్నారు.రిటైర్మెంట్ లోపు ప్రతి ఉద్యోగికి ఒక్కో ప్రమోషన్ కల్పించేందుకు కంగార్ యూనియన్ చేసిన కృషిని గుర్తుచేశారు. ఉద్యోగులకు ఆరోగ్య బీమా (గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు) సదుపాయాన్ని, అలాగే పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ నిధులను విడుదల చేయించేందుకు బోర్డు నుండి హామీ పొందిన విషయాన్ని వివరించారు. ఇంకా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఎన్నికలలో తన అభ్యర్థిత్వాన్ని బలపరచి కంగార్ యూనియన్ను ఘనవిజయానికి చేర్చాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు బిల్డర్ శ్రీనివాస్, జగన్ మోహన్, వెంకట సుబ్బయ్య, కుమార్, కోడుమూళ్ల శ్రీనివాస్, మహమ్మద్ ఘోస్, విజయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఆర్ నగర్లో అధికారులు, కార్పొరేటర్ పర్యటన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో బుధ వారం స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక అంగన్ వాడి స్కూల్ ను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. అంగన్ వాడి టీచర్ పద్మజ మాట్లాడుతూ.. అంగన్ వాడి స్కూల్ లో వాష్ రూమ్ లు సరిగా లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని వెంటనే ఈ సమస్యను పరి ష్కరించాలని కార్పొరేటర్ ను కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యను పరి ష్కరించాలని జీహెచ్ఎంసీ ఈఈ లక్ష్మణ్, డిఈ లౌక్యను కోరారు. బస్తీదవాఖాన సందర్శన...

అనంతరం కార్పొరేటర్, స్థానికంగా ఉన్న బస్తీ దవాఖానను సందర్శించారు. ఇందులో వాక్సి నేషనన్ సెంటర్ ను కార్పొరేటర్ పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కషప్,బస్తీ దవా ఖాన సిబ్బంది స్వప్న, జ్యోతి, భావిక, చంద్ర కాంతా,శైలజా,మంగమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం

### ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం

### దామల నివారణ - వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన సదస్సులో వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃమన ఇంటి శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా ఆరోగ్య సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో బుధవారం దామల నివారణ - వాటి ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమం జరిగింది. జిహెచ్‌ఎమ్‌సి అధికారులు, శానిటేషన సిబ్బంది, వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సులో కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలలో చెత్త లేకుండా చూసుకోవాలని, వాడి పేడేసిన కొబ్బరి బోండాల వల్ల గాని, మన ఇంటి పైన ఉన్న ట్యాంక్ శుభ్రం లేకపోవడం వల్ల కానీ, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉంటాయని అందుకు గాను ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ సమావేశంలో జిహెచ్‌ఎమ్‌సి డిప్యూటీ కమీషనర్ సేవ ఇస్లావత్, ఏ.ఈ మనెమ్మ, డిపిఓ అశ్వినికుమార్, శానిటేషన ఏఈ ప్రసాద్, డిజిఎం రాజగోపాల్, డాక్టర్ నగేష్ నాయక్, యాదగిరి, పర్వతాలు, శక్తినగర్ కాలనీ అధ్యక్షులు అబ్బనగోని అజయ్‌యాదవ్, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు హరీందర్‌రెడ్డి, నాగార్జున కాలనీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, వెంకటరమణ కాలనీ అధ్యక్షులు నవీన్‌కుమార్, ఈస్ట్ కాలనీ అధ్యక్షులు సతీష్‌గౌడ్, రాజిరెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రేడియో కాలనీ అధ్యక్షులు వెంకటేష్, అనురాధ కాలనీ ప్రసిడెంట్ ఈశ్వర్, పద్మావతీ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జుననగర్ కాలనీ ప్రసిడెంట్ ప్రేమ్ కుమార్, జహంగీర్ నగర్ కాలనీ యూసుఫ్, నాయకులు సాయికిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రాన్షు సింగ్‌కు అంతర్జాతీయ గుర్తింపు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : టాటా మోటార్స్ వాణిజ్య వాహన విభాగానికి వైస్ ప్రెసిడెంట్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శుభ్రాన్షు సింగ్‌కు గౌరవనీయమైన అంతర్జాతీయ గుర్తింపు లభించింది. 2025 సంవత్సరం కోసం ఫోర్బ్స్ వెలువరించిన ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన సిఎంఓల జాబితాలో ఆయన పేరు స్థానం దక్కించుకుంది. మార్కెటింగ్ రంగంలో ఆయన చూపిన వ్యూహాత్మక దృష్టికోణం, బ్రాండ్ రూపుదిద్దడంలో పెట్టిన కృషి, భారతీయ సంస్కృతిపై లోతైన అవగాహనకు ఇది నిదర్శనంగా నిలిచింది.ప్రతిష్టాత్మకంగా భావించబడే ఈ జాబితాలో భారతదేశం తరఫున ఎంపికైన ఇద్దరు సిఎంఓల్లో శుభ్రాన్షు ఒకరు కావడం గర్వకారణంగా మారింది. వినియోగదారుల ప్రవర్తనను ప్రభావితం చేస్తూ, బ్రాండ్ కథనాల రూపకల్పనలో ప్రేరణాత్మక మార్పులు తీసుకొచ్చిన వారి కృషిని గుర్తిస్తూ ఫోర్బ్స్ ఈ జాబితాను ప్రతివార్షికంగా విడుదల చేస్తోంది.అంతేకాక, న్యూయార్క్‌లో నమోదు అయిన ఎఫీ లయన్స్ ఫౌండేషన్ ప్రారంభ డైరెక్టర్ల బోర్డులో శుభ్రాన్షు సింగ్‌కు స్థానం లభించడం మరో మైలురాయిగా నిలిచింది. ఈ ఫౌండేషన్ ప్రపంచవ్యాప్తంగా తక్కువ ప్రాతినిధ్యం కలిగిన వర్గాల యువ మార్కెటింగ్



ప్రతిభను ప్రోత్సహించేందుకు కృషి చేస్తోంది. భారతదేశం, దక్షిణాసియాలో ప్రత్యేక దృష్టితో ఈ ఫౌండేషన్ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లేందుకు శుభ్రాన్షు కీలక పాత్ర పోషించనున్నారు."ఈ గౌరవం చాలా వినయంగా స్వీకరిస్తున్నాను. ఇది నా జట్టు, భాగస్వాముల సహకారంతో సాధ్యమైంది. బ్రాండ్ నిర్మాణం ద్వారా అర్థవంతమైన కథనాన్ని సమాజానికి అందించగలమన్న నమ్మకం నాలో ఉంది," అని శుభ్రాన్షు అన్నారు.మార్కెటింగ్ రంగాన్ని ప్రభావితం చేసే నాయకుడిగా, భావోద్వేగాన్ని, ఉద్దేశ్యాన్ని మరియు జాతీయతను మేళవిస్తూ వాణిజ్య వాహన విభాగానికి శక్తివంతమైన కొత్త దిశను ఆయన ఇచ్చారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆకాంక్షలకు అనుగుణంగా టాటా మోటార్స్ బ్రాండ్‌ను రూపుదిద్దిన శుభ్రాన్షు దృష్టికోణం ప్రస్తుతం మార్కెటింగ్ రంగానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

# పద్మారావు గౌడకి బోనాల జాతర ఉత్సవాల ఆహ్వానం

సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : ఆషాఢమాసం సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే బోనాలు వేడుకల్లో పాల్గొనాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తీగుల్ల పద్మారావు గౌడ్ ను ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులు ఆహ్వానించారు. సికింద్రాబాద్ టకార బస్తీలోని వారి నివాసంలో దేవాదాయ శాఖ అధికారి రాజేష్ తో పాటు అధికారుల బృందం పద్మారావు గౌడ్ ను కలిసి గోల్కొండ, సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి, బాల్కంపేట్ బోనాలు వేడుకల ఆహ్వాన పత్రికలను పద్మారావు గౌడ్ కు అందించారు.



# ఇంజనీర్స్ కాలనీలో పార్కు స్థలాన్ని కాపాడండి

### కాలనీ వాసుల కోరిక మేరకు పార్కు స్థలాన్ని పరిశీలించిన హైడ్రా అధికారులు

### విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామన్న హైడ్రా అధికారులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్ కాలనీ ఫేస్ -1లో ఉన్నపార్కు స్థలాన్ని కాపాడాలని కాలనీ వాసులు కోరారు. కాలనీ లే అవుట్ సమయంలో కాలనీ వాసుల సౌకర్యార్థం పార్కు కోసం కెటాయించిన స్థలాన్ని నేడు కొంత మంది వ్యక్తులు వచ్చి స్థలం మాది అంటు కోర్టుకు వెళ్లడం జరిగిందని ఈ విషయంపై తగు విచారణ జరిపి పార్కు కోసం వదిలిన స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కాలనీ వాసులు మంగళవారం హైడ్రా అధికారులకు విన్నవించడంతో స్పందించిన అధికారులు బుధవారం ఇంజనీర్స్ కాలనీ ఫేస్-1లో పార్కు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంజనీర్స్ కాలనీ 1992లో లే అవుట్ చేశారని ఆ సమయంలో స్థల యజమాని కాలనీ వాసుల సౌకర్యార్థం కొంత స్థలాన్ని పార్కు కోసం వదిలారని, ఆ విషయాన్ని ధృవీకరిస్తు జిహెచ్‌ఎమ్‌సి అధికారులకు కూడా విషయాన్ని వెల్లడించారని కాలనీ వాసులు వివరించారు. స్థల యజమానులు ఉర్మిళాదేవి, రామచంద్రరెడ్డిలు మృతి చెందడంతో ప్రస్తుతం వారి కుమార్తె అల్లుడు వచ్చి ఈ స్థలం మాదేనంటు కోర్టుకు వెళ్లారని తద్వారా కాలనీ వాసుల సౌకర్యార్థం వదిలిన స్థలం అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉందని దీనిని కాపాడాలని కాలనీ వాసులు హైడ్రా అధికారులకు వివరించారు. స్థలాన్ని పరిశీలించి కాలనీ వాసుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్న హైడ్రా ఎల్బీనగర్ జోన్ సిఐ సైదులు, అధికారి బాసిరెడ్డిలు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి వారి ఆదేశాల ప్రకారం తగు నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

# స్మార్ట్‌ఫోన్ టెండర్లలో నిబంధనలకు పాతర

### ఎంపికకు ముందే మొబైల్ కంపెనీ, మాడల్‌ను ప్రకటించిన ప్రభుత్వం, అంగన్‌వాడీ కేంద్ర సూపర్‌వైజర్లకు సెల్‌ఫోన్ల కొనుగోలుపై టెండర్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు స్మార్ట్‌ఫోన్లు అందించేందుకు ప్రభుత్వం పిలిచిన టెండర్లలో కుంభకోణం ఉన్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వంలోని కొందరు ముఖ్యనేతలు, అధికారులు భారీ స్కెచ్ వేసినట్టు తెలుస్తున్నది. మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో టెండర్ల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంలో కొందరు పెద్దలు చక్రం తిప్పినట్టు ఆ శాఖలోనే చర్చ నడుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు స్మార్ట్‌ఫోన్లు అందజేయాలని నిర్ణయించింది. టెండర్లు పిలిచి సెల్‌ఫోన్లను సమకూర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. టెండర్‌ల కోసం మార్గదర్శకాలు జారీ చేసింది. ఇందులో భాగంగా తెలంగాణలో 38,117 సెల్‌ఫోన్‌లు సమకూర్చుకోవాలని మహిళాశిశు సంక్షేమశాఖ నిర్ణయించింది. ఈ నెల 12న నోటిఫికేషన్ జారీ చేసి, 23వ తేదీ వరకు గడువు విధించింది. కానీ ఓ కంపెనీకి చెందిన మాడల్‌ను ఖరారు చేసింది. ప్రీబిడ్ సమావేశం నిర్వహించకుండా,టెండర్ల ప్రక్రియ ముగియకుండా మాడల్‌ను ఖరారు చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యనేతలు నచ్చిన కంపెనీకి టెండర్లను కట్టబెట్టి, కమీషన్లు తీసుకునేందుకు కుట్రపన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్రం మార్గదర్శకాల ప్రకారం కంపెనీల నుంచి టెండర్లు స్వీకరించాలి. కంపెనీల మధ్య పోటీ ఏర్పడితే ఉత్తమమైన సాంకేతికత కలిగిన ఫోన్లు తక్కువ ధరకు సమకూర్చుకోవచ్చు. తద్వారా ప్రజాధనం వృథాకాకుండా ఉంటుంది. కానీ, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం ఒక కంపెనీ స్మార్ట్‌ఫోన్ల డీలర్లకు మాత్రమే కాంట్రాక్ట్‌ను కట్టబెట్టడం వెనుక ఆంతర్యమేంటనేది స్త్రీశిశు సంక్షేమశాఖలోనే కొందరు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.టెండర్ నిబంధనలను కూడా ఆ కంపెనీకి అనుగుణంగా మార్చినట్టు తెలుస్తున్నది. టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ల నేతలు డిమాండ్ చేస్తున్నారు.




# అమవాస్య రోజు అన్నదానం ఎంతో తృప్తినిస్తుంది

### కుంచకూరి చెన్నకేశవరావు గుప్తాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని, అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యమని కుంచకూరి చెన్నకేశవరావు గుప్తా అన్నారు. బుధవారం నిజాంపేట్ ఆర్యవైశ్య సంఘం బాచుపల్లి మండలం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. చెన్నకేశవజయంత్ ఫర్నిచర్ షాప్ ముందు మేడ్చల్ ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి కుంచకూరి చెన్నకేశవరావు గుప్తా దాతలు వారి కుటుంబసభ్యులు, కమిటీ సభ్యులతో కలిసి 14వ నెల అమావాస్య అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ముందుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వందలాదిమంది అమావాస్య అన్నదానం ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ మంగళవారం మార్యదపూర్వకంగా కలిశారు. గాంధీ భవన్‌లో జరిగిన సమావేశం అనంతరం సీఎంను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కూడా ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## డాక్టర్ శరత్ చంద్రమౌళికి ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్, లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ నుంచి గుర్తింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళికి లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ నుంచి ఫెలోషిప్ లభించింది. ఇది ప్రపంచంలోనే ప్రఖ్యాత సంస్థ నుంచి అందిన అతిపెద్ద గౌరవం. వైద్యరంగంలో సాధించిన విజయాలు, ఈ రంగానికి చేసిన అసాధారణ సేవలకు గాను డాక్టర శరత్ చంద్ర మౌళికి ఈ ఫెలోషిప్ ప్రకటించారు.లండన్ లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ముంతాజ్ పటేల్ ఈ సర్టిఫికెట్‌పై సంతకం చేశారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో పేరొందిన రుమటాలజిస్టుగా సేవలందిస్తున్న డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళి సుదీర్ఘకాలంగా ఈరంగంలో అసమాన సేవలు అందిస్తున్నారు.వైద్య ప్రమాణా లను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం, రోగులకు అందే చికిత్సలను మరింత మెరుగుపరచడంలో ఆయన నిబద్ధత కారణంగా ఆయనకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కిమ్స్ ఆస్పత్రిలో కన్సల్టెంట్ రుమటాలజిస్టుగా సేవలందిస్తున్న డాక్టర్ శరత్ చంద్రమౌళికి రుమటాలజీ, క్లినికల్ ఇమ్యునాలజీ లలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. వైద్యరంగం అంటే అపార ప్రేమాభిమానాలు ఉన్న ఆయన.. వైద్యం చేయడంతో పాటు అనేకమంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, రుమటాలజిస్టు లకు శిక్షణ అందించారు. దాంతోపాటు ప్రజారోగ్య కార్యక్రమాలు,వైద్య పరిశోధనల్లో నిరంతరం పాల్గొంటారు. దేశ విదేశాల్లో కంటిన్యుయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) కార్యక్రమాలు నిర్వహించారు. 1518లో స్థాపించిన రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్.. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన వైద్య సంస్థల్లో ఒకటి. వైద్యవిద్య, వృత్తిప్రమాణాల్లో అత్యున్నత ప్రమాణాలను ఇది నిర్దేశిస్తుంది. ఇలాంటి అసాధారణ సంస్థ నుంచి ఎఫ్ఆర్‌సీపీ లభించడం అంటే వైద్యవృత్తిలో అంతర్జాతీయ స్థాయిలో అందించిన సేవలకు గుర్తింపుగానే భావించాలి. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ చంద్రమౌళి మాట్లాడుతూ, “ఈ గౌరవం అనేది కేవలం నాకు వ్యక్తిగతంగా లభించిన గుర్తింపు మాత్రమే కాదు. నా ఈ ప్రయాణాన్ని రూపుదిద్దిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, అధ్యాపకులు, స్నేహితులు, పేషెంట్లు.. వీరందరి సమైక్య కృషి ఫలితమే. ఈ సమాజ సంక్షేమం, ఆరోగ్యం కోసం నేను మరింత అర్థవంతంగా కృషి చేయడాన్ని కొనసాగిస్తూనే ఉంటాను” అని తెలిపారు. భారతీయ వైద్యుల్లో కొత్త తరానికి ఈ గుర్తింపు అనేది ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. అంతర్జాతీయ వైద్య రంగంలో భారతదేశ నాయకత్వం మరింత ఎదుగుతుందనడానికి ఇదొక నిదర్శనం. ఈ అసాధారణ విజయం సాధించినందుకు డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళిని కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, యావత్ కిమ్స్ వైద్య బృందం, ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్ నేషనల్ చాప్టర్, ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ సభ్యులు మనస్ఫూర్తిగా అభినందించారు. రోగులకు చికిత్స, వైద్యపరమైన నైతిక ప్రమాణాలు, వైద్యరంగంలో నిరంతర పురోగతి దిశగా ఆయన చూపిన నిబద్ధతకు ఈ ఫెలోషిప్ ఒక గుర్తింపు.

# నిరుపేద విద్యార్థులకు అర్జాస్ స్టీల్ స్కాలర్‌షిప్‌లు

## అర్జాస్ స్టీల్స్ సీఈఓ పసుపులేటి ఆనంద్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :నిరుపేద విద్యార్థులైన 12 మందిని సందూర్ విద్యా ప్రోత్సాహ స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేసి అర్జాస్ స్టీల్ స్కాలర్‌షిప్ లు అందజేసామని అర్జాస్ స్టీల్స్ సీఈఓపసుపులేటి ఆనంద్ ప్రకటించారు.2025 సంవత్సరానికి గానుఈ స్కాలర్‌షిప్ లు అందజేస్తున్నందుకు తాము గర్విస్తున్నామన్నారు.ఈ మేరకు బషీర్ బాగ్ లో బుధవారం ఆయన మాట్లాడారు.తాడిపత్రి మండల్ చుట్టుపక్కల గ్రామాల నుండి పది మంది బాలికలు, ఇద్దరు అబ్బాయిలు ఎంపికయ్యారన్నారు.వారివిద్యాభ్యాసం గొప్పగా ఉండాలని, వారి కలలను సహకారం చేసేందుకు తాము ప్రోత్సాహాన్ని అందిస్తున్నామన్నారు.భవిష్యత్తులో అధిక సంఖ్యలో విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించేందుకు తమ సేవలను విస్తరిస్తామన్నారు.
వెనుకబడిన విద్యార్థులకు విద్యను స్పాన్సర్ చేసి సాధికారత కల్పించడమే లక్ష్యంగా అర్జాస్ స్టీల్స్ కృషి చేస్తుందన్నారు.ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడి, వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా అర్హులైన 10వతరగతి ఉత్తీర్ణులైన వారికి స్కాలర్‌షిప్ ఇవ్వడం జరిగిందన్నారు.దీంతో విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ ,కమ్యూనికేషన్, సివిల్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్,ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వంటి విభాగాలలో డిప్లొమా కోర్సులు చేపట్టడానికి అవకాశం కల్పిస్తున్నామన్నారు.కర్ణాటక, సందూర్‌లోని ప్రతిష్టాత్మక సంస్థ అయిన




యశ్వంత్‌నగర్‌లోని సందూర్ పాలిటెక్నిక్ కళాశాలలో 100% ఉచిత రెసిడెన్షియల్ విద్యను అందించడం ద్వారా తాడిపత్రి మండలం చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి ఎస్ వి పి ఎస్ కార్యక్రమం రూపొందించబడిందన్నారు.ఈ కార్యక్రమం కింద ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.1.5 లక్షలు ఖర్చు చేయబడుతుందన్నారు. ఇది మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ విద్యకు పూర్తి మద్దతును అందిస్తుందన్నారు.తమ చొరవవల్ల పేద గ్రామీణ యువత విద్య,భవిష్యత్తు అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎంపికైన 12 మంది విద్యార్థులకు ప్రవేశపత్రాలను నాగరాజు ఎంఈఓ, జయప్రకాష్ దేవరాజ్ సిఓఓ, రాజేష్ రంజన్ ఠాకూర్ ప్లాంట్ హెచ్ఆర్, మిసా నరేందర్ సిఎస్ఆర్ హెడ్ ఇతర అర్జాస్ స్టీల్స్ సిబ్బంది అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 100 రోజుల మహోద్యమ పోస్టర్ ఆవిష్కరణ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణను ఈ ఏడాది చివరికల్లా డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మారుస్తామని, యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని యాంటీనార్కోటిక్ బ్యూరో డి.ఎస్.పి సోమనాథం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విద్యార్థి సేన ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకై వందరోజుల మహోద్యమ పోస్టర్ ను రాష్ట్ర అధ్యక్షుడు పీకే శివప్రసాద్ నేతృత్వంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ సోమనాథం మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన డ్రగ్ ఫ్రీ తెలంగాణలో విద్యార్థి సేన భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేసి సంవత్సర కాలము గడిచిందని అన్నారు. ఇప్పటివరకు రూ .100 కోట్ల డ్రగ్ ను పట్టుకున్నట్లు వెల్లడించారు. యువత లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితాలను స్థిరపరచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు టికే శివప్రసాద్ మాట్లాడుతూ.. తమ విద్యార్థి సేన విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూనే , వారిని డ్రగ్ ఫ్రీ చేసేందుకు బాధ్యతగా పనిచేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. తమ సేన ఆధ్వర్యంలో వందరోజుల మహోద్యమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల పవన్, రామ్, రాజేష్, విష్ణు, వెంకట్, భాస్కర్, ఇతర అధికారులు విద్యార్థులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగుల విద్యార్థులకు ప్రతిభ అవార్డ్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):వికలాంగుల పిలుపు మాసపత్రిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించు వికలాంగుల ప్రతిభ అవార్డులు 2025–26 సంవత్సరాలుగాను దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుంది. టెన్త్ క్లాసు, ఇంటర్మీడియట్ ,డిగ్రీ ,పీజీలలో మొదటి ర్యాంకు పొందిన దివ్యాంగులు (అందులు, బదిరులు, శారీరక వికలాంగులు)జులై 3వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల పిలుపు మాసపత్రిక ఎడిటర్ కొల్లి నాగేశ్వరరావు తెలిపారు. గత 15 సంవత్సరాలు గా నిర్వహిస్తున్నటువంటి ఈ ప్రతిభ అవార్డుల కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించాలని , ప్రతిభ కనబర్చిన వికలాంగుల విద్యార్థులను వెలికి తీసి వాళ్లకి ప్రత్యేక గుర్తింపుని ఇవ్వాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. వివరాలు కొరకు 9346636516 లేదా vikalangu-lapilupu@gmail.com%కు పంప గలరు.

## వైద్యరత్న అవార్డు 2025 కు ఎంపికైన వైద్యురాలు డాక్టర్ శైలజ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ వైద్యురాలు హిమాయత్ సాగర్ లోని ఇంజనీరింగ్ రీసెర్చ్ లేబరేటరీస్ లో సీనియర్ మెడికల్ ఆఫీసర్ గా వైద్య సేవ అందిస్తున్న డాక్టర్ డి శైలజ ను ఈ ఏడాది వైద్య రత్న అవార్డు 20 25 కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. జులై 1వ తేదీన భారతరత్న డాక్టర్ బి సి రాయ్ జయంతిని పురస్కరించుకొని జరిపే జాతీయ వైద్యుల దినోత్సవం రోజున శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ చేతుల మీదుగా ఈ అవార్డును ప్రధానం చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య సమస్యలపై ఎన్నో ప్రసంగాలు క్యాంపులు నిర్వహిస్తూ,ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో వివిధ రోగాల పరిష్కారాలపై ఎన్నో శిబిరాలు నిర్వహించారు. క్షయ ఎయిడ్స్, హెచ్ఐవి, కుష్టి, వ్యాధి,పల్స్ పోలియో మరియు సీజనల్ డిసీజెస్ లను ప్రభుత్వ పాఠశాలలో హైజిన్ పరిశుభ్రతపై ఎంతో అవగాహన కలిగించి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. ఏరియా హాస్పిటల్ తాండూర్ లో రెండు సంవత్సరాలు మారుమూల గ్రామాలలో ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రాంత వారికి ఆరోగ్య సమస్యలపై ఎన్నో శిబిరాలు నిర్వహించి అందరి మన్నలు పొందారు. గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా మెదక్,మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలలో ఆసుపత్రులకు వచ్చే రోగులను రోగులు పట్ల అవగాహన కలిగించి నయం చేసి ఉన్నతాధికారులచే ఎన్నో ప్రశ్నించాలి అందుకున్నారు. కరోనా లాక్ డౌన్ సమయంలో కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ఎందరు రోగులకు వైద్యం అందించారు. .ప్రభుత్వ రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్ లోని ఇంజనీరింగ్ పరిశోధన ల్యాబ్స్ లో నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ లపై, ఆరోగ్య సమస్యలపై సేవలందించారు.ఎన్నోసార్లు బ్లడ్ డొనేషన్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ చే కూడా డాక్టర్ శైలజను సన్మానించి ప్రశించారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి మేడ్చల్ నియోజకవర్గాన్ని సందర్శించినప్పుడు డాక్టర్ శైలజ పనితీరు తెలుసుకొని ప్రశంసించారు.ప్రస్తుతం రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ ఇంజనీరింగ్ పరిశోధన ల్యాబ్ లో మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తూ అక్కడి సిబ్బందికి నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు డీజీఎమ్ మోహన్ రాజ్ ని యువ నాయకులు ముఠా జైసింహ వారిని కార్యాలయంలో కలిశారు.విధుల్లో నిబద్ధతతో ముందుకు సాగుతూ, ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, జావీద్,జఫ్ఫార, మునవార్ చాంద్, సయెద్ సర్వర్ పాల్గొన్నారు.

# జూలై 19న గీతం 16వ స్నాతకోత్సవం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవ వేడుకను జూలై 19న (శనివారం) హైదరాబాదు ప్రాంగణంలోని ప్రతిష్టాత్మక శివాజీ ఆడిటోరియం లో నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్,ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ తో సహా వివిధ విభాగాలలో 2024–25 విద్యా సంవత్సరంలో పట్టభద్రులైన విద్యార్థులు ఈ వేడుకలలో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలియజేశారు. అర్హత కలిగిన విద్యార్థులు జూలై 14, 2025వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం, పేర్ల నమోదు (రిజిస్ట్రేషన్) కోసం విద్యార్థులు గీతం వెబ్ సైట్ %www.gitam.edu% ను సందర్శించాలన్నారు.

# ఎల్బీనగర్‌లో ఏనుగు దంతాల స్మగ్లర్ అరెస్ట్?

● రెండు ఏనుగు దంతాలు, మొబైల్ ఫోన్ స్వాధీనం ● మరొక నిందితుడి పరారీ, పోలీసుల గాలింపు
● దంతాల విలువ సుమారు రూ. 3 కోట్లు ఉంటుందని అంచనా






హయత్,నగర్, మేజర్‌న్యూస్: ఏనుగుల దంతాలను అక్రమంగా విక్రయించడానికి ప్రయత్నిస్తున్న ఓ స్మగ్లర్?ను ఎల్బీనగర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ టీం అధికారులు, హయత్ నగర్ అటవీశాఖ రేంజ్ అధికారులు అరెస్ట్? చేశారు. అతడి నుంచి రెండు ఏనుగు దంతాలు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఏనుగు దంతాల విలువ అంతర్జాతీయ మార్కెట్ లో సుమారు రూ. 3 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో బుధవారం సీపీ సుధీర్ బాబు సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. ఏపీలోని అన్నమయ్య జిల్లా రాయచోటి మండలానికి చెందిన రేకులకుంట ప్రసాద్ (32) డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అయితే, వచ్చే సంపాదన సరిపోకపోవడంతో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలతో సులభంగా డబ్బు సంపాదించేవాడు. గతంలో ఇతడు ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో తిరుపతి జిల్లాలోని ఆర్ఎస్ఎఎస్‌టీఎఫ్ (రెడ్ సాండర్స్ యాంటీ-స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్) పోలీసులు అరెస్టు చేసి, ఈ ఏడాది ఫిబ్రవరిలో తిరుపతి సబ్-జైలుకు తరలించారు. ఇదే కేసులో మరో నిందితుడు లోకేశ్వర్ రెడ్డిని కూడా అదే జైలులో ఉంచారు. వారిద్దరూ జైలులో స్నేహితులుగా మారి, జైలు నుంచి విడుదలైన తర్వాత ఏనుగు దంతాలను భారీ లాభాలకు విక్రయించాలని పథకం వేశారు. పథకం ప్రకారం లోకేశ్వర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలోని శేషాచలం అడవికి వెళ్లి అక్కడ రెండు ఏనుగు దంతాలను సేకరించాడు. ఈ ఏనుగు దంతాలను హైదరాబాద్‌లో అధిక ధరకు అమ్మాలని ప్రసాద్‌తో కలిసి హైదరాబాద్ కు వెళ్లడానికి ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఎక్కారు. 25వ తేదీ బుధవారం ఉదయం ఎల్బీనగర్ చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎస్వోటీ బృందం, హయత్ నగర్ అటవీశాఖ అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రసాద్‌ను అరెస్టు చేసి, అతడి నుంచి రెండు ఏనుగు దంతాలు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు లోకేశ్వర్ రెడ్డి తప్పించుకున్నాడు. అంతరించిపోతున్న జంతువులను రక్షించాలని, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు జరిగితే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీపీ సుధీర్ బాబు కోరారు. సమావేశంలో ఎల్బీనగర్, మహేశ్వరం ఎస్వోటీ అదనపు డీసీపీ ఎండీ షకీర్ హుస్సేన్, హయత్ నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సాయి ప్రకాశ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా

### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన సుధారాణి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.2,50,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి చైర్మన్ అరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకు సహకారం అందించిన అరెకపూడి గాంధీకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కళ్యాణ్ నగర్ చౌరస్తాకు పిజెఆర్ చౌరస్తగా పేరు పెట్టాలి

### డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : పేదోళ్ల దేవుడు దివంగత సిఎల్‌పి మాజీ నేత పి.జనార్ధన్‌రెడ్డి అని ఆ మహానుభావుని పేరును గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు నిర్మించిన ఫ్లై ఓవర్‌కు పి.జనార్ధన్‌రెడ్డి పేరును రాష్ట్ర ప్రభుత్వం పెట్టడముపై మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత తెలియజేస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి వెంగళరావు నగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎ.సన్నీగౌడ్, డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎ.వి. మల్లేష్ గౌడ్, నాగరాజు భరత్ తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అటు యుసఫ్‌గూడ, నుండి వెంగళరావునగర్ నుండి రాజీవ్‌నగర్, మోతీనగర్, ఎ.జి కాలనీ, వెంగళరావునగర్ వెళ్లే ప్రధాన రహదారి పి.జె.ఆర్ విగ్రహము ఉన్న కళ్యాణ్ నగర్‌లో ఉన్న చౌరస్తాకు పి.జె.ఆర్ చౌరస్తాగా అధికారికంగా నామకరణం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీరంగపురం కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగపురం కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని అన్నారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులను, సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర తాగునీటి వసతి మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం కాలనీవాసులు కేశవరావు, సుబ్బారావు, రామకృష్ణ, ప్రసాద్, గంగరాజు, మూర్తిరాజు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పింఛన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి

### వీహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరికీ పింఛన్లు పెంచి స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ దివ్యాంగులు అంటేనే పాలకులు, చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దివ్యాంగులకు ఇచ్చిన హామీలో భాగంగా పింఛన్ రూపాయలు 4 నుండి 6 వేల వరకు పెంచాలని అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలో అమలు చేస్తున్న మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా వికలాంగులకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వికలాంగుల సంఘాల ఆధ్వర్యంలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఉద్యమం తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. పలు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దివ్యాంగుల బందు ఏర్పాటు చేసి రూపాయలు 10 లక్షలు దివ్యాంగులకు అందజేయాలని, ఆరోగ్య భద్రత కార్డులు అందజేసి రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందే విధంగా చూడాలని, దివ్యాంగులైన తల్లిదండ్రుల పిల్లలకు కార్పొరేట్ ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్య అందించాలని కూడా కోరారు. నామినేటెడ్ పదవుల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాల్లో భాగంగా ఎంత మంది దివ్యాంగులు ఉంటే అంత మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం

పద్మశ్రీ మందకృష్ణ తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికి దివ్యాంగుల సంఘాల నుండి పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. వి హెచ్ పి ఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ ఎల్ గోపాల్ రావు , కో చైర్మన్ అందే రాంబాబు , జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం, జాతీయ మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి, రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ,జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసిం ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తిరుపతమ్మ, వికలాంగుల సంఘాల ప్రతినిధులు నల్లగొండ శ్రీనివాస్, కొల్లి నాగేశ్వరరావు, చెరుకు నాగభూషణం ,మురిగాడి నరసింహ ,గుత్తికొండ కిరణ్, వంశరాజ్ రామచందర్, పద్మప్రియ, పూల నాగరాజు, గిద్దె రాజేష్, తుడుం రాజేందర్, మల్లికార్జున్ ,బండ జగన్, సుధాకర్, వెంకట్ రెడ్డి ,రవి, మహమ్మద్ షఫీ ,కొత్త వెంకన్న, సైదులు కొమర మల్లు,పంది శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నేడు గోల్కొండ కోటలో బోనాల ఉత్సవాలు ప్రారంభం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీజగదాంబిక మహాంకాళి అమ్మవారి బోనాలు ఈనెల 26వ తేది గురువారంనుంచి ప్రారంభం అయి,జూలై.24వ తేదిన అమ్మవారి బోనాలు ముగుస్తాయి. ఇక్కడి అమ్మవారికి వారంలో రెండు సార్లు అనగా ప్రతి ఆదివారం,గురువారం రోజుల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పిస్తారు. గత కొన్ని రోజులుగా అమ్మవారి ఆలయం పరిసరాల్లో భక్తుల రద్దీని తట్టుకునేందుకుగాను అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో





దేవాదాయ శాఖ,బల్దియా,విద్యుత్,జలమండలి,పోలీస్,ఆర్.అండ్ బి.,రెవెన్యూ,వైద్య,ఆరోగ్య శాఖ,అగ్నిమాపక,సాంస్కృతిక శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ, అధికారులు తమవంతు కృషి చేసి,అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈసారి గోల్కొండలోని శ్రీజగదాంబిక మహాంకాళి అమ్మవారి బోనాలను కనివిని ఏరుగనిరీతిలో భారీ ఏత్తున నిర్వహించడమేగాక, ఆలయంకువచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వంకూడ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులందరు సమన్వయంగా వ్యవహరించి, నెల రోజులపాటు కొనసాగే బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తమవంతు కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు సంబంధిత అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో జరిగే ఈసారి బోనాల ఉత్సావాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 20కోట్ల నిధులను కేటాయించింది. తెలంగాణ ప్రజలు అత్యంత ఆనందోత్సవాలతో జరుపుకునే పండుగల్లో అమ్మవారి బోనాల పండుగకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను తిలకించాలంటే అందుకు ప్రతీరూపం చారిత్రాత్మకమైన గోల్కొండలోని శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాలే తగిన సాక్ష్యం. అందుకే భక్తులు ఇక్కడి అమ్మవారిని " తమ ఇంటి ఇలవెల్పుఅని.... భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారుగా తరతరాలుగా భక్తులు అమ్మవారిని కొలుస్తారు. చారిత్రాత్మకమైన గోల్కొండలోని జగదాంబిక అమ్మవారి బోనాలు తెలంగాణ ప్రజలకు పుట్టినిల్లు. తెలంగాణ ప్రాంతంలో బోనాలు ఉత్సవాలు మొట్ట మొదట గోల్కొండలోని శ్రీ జగదాంబిక అమ్మవారి ఆలయంనుంచే ప్రారంభం అయి నెల రోజుల తర్వాత ఇక్కడి అమ్మవారి బోనాలతోనే ముగియడం అనవాయితీగా వస్తోంది. ప్రతి ఏటా ఆషాడ మాసంలో వచ్చే అమ్మవారి బోనాలను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తిభావంతో ఈ పండుగను జరుపుకుంటారు. తెలంగాణ ప్రాంతవాసులు తరతరాలుగా ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం అనవాయితీగా వస్తున్న ఆచారం. ఈ ఆచారం నేటికి చెక్కుచెదరకుండ కొనసాగుతుంది. ప్రధానంగా రాజధాని నగరంలో బోనాల ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 20కోట్ల నిధులు కేటాయించింది.

**నాడు గోల్కొండ నవాబులు.... నేడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ.....** గోల్కొండను పాలించిన గోల్కొండ నవాబులే స్వయంగా శ్రీజగదాంబిక అమ్మవారి ఆలయాన్ని నిర్మించి అప్పట్లోనే మతసామరస్యాన్ని చాటిచెప్పారు. అంతేగాక ఆనాటినుంచికూడ గోల్కొండ నవాబులు ప్రతి ఏటా అమ్మవారికి ఆషాడ మాసంలోవచ్చే బోనాల పండుగకు ప్రత్యేకంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేవారు. ఇదే అనవాయితీని నేటివరకుకూడ రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతగా ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రిచేత అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుంది. ఇదిలా ఉండగా తెలంగాణలో బోనాల పండుగ జాతర ఇక్కడి జగదాంబిక ఆలయంనుంచే ప్రారంభం అవుతున్న నేపథ్యం లో, జంట నగరంలోని పలు చారిత్రాత్మకమైన అమ్మవారి ఆలయాలకు "సారే రూపం"లో అమ్మవారికి పట్టు వస్త్రాలను జగదాంబిక ఆలయ కమిటీవారు సమర్పించడంకూడ కొనసాగు తుంది.



**జగదాంబిక అమ్మవారి ఆలయంలో పూజల విశిష్టత.....** ఏ ఆలయంలో లేని పూజల విశిష్టత ఇక్కడి జగదాంబిక ఆలయంలో కొనసాగడం తరతరాలుగా వస్తున్న ఆచారం. ప్రధానంగా బోనాల పండుగ ప్రారంభం అయిన రోజునుంచి ముగింపువరకు ఆలయంలో అమ్మవారికి "తొమ్మిది ప్రత్యేక పూజలు" నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ తొమ్మిది పూజల్లో ప్రతి వారం అనగా ఆదివారం,గురువారం రోజుల్లో భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఈ రోజుల్లోనే అమ్మవారి ఆలయం భక్తులతో జనసంద్రంగా,భారీ సందడితో క్రిక్కిరిసిపోయి,పెద్ద జాతరను తలపిస్తోంది.



అంతేగాక ఈ నెల రోజులపాటు గోల్కొండ కోటలోకి ఉచితంగా ప్రవేశం లభిస్తోంది. ప్రతి ఏటా అమ్మవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉండడం గమనార్హం.జూన్,26వ తేదినుంచి జూలై,24వ తేదివరకు కొనసాగనున్న శ్రీ జగదాంబిక- మహంకాళి అమ్మవారి బోనాలు....

చారిత్రాత్మకమైన గోల్కొండలోని శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాలు ఈనెల 26వ తేదినుంచి ప్రారంభం అయి జూలై,24వ తేది వరకు బోనాల ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ట్రస్ట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సి. వసంత,బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కె. చంటిబాబులు తెలిపారు. జూన్,26వ తేదిన లంగర్‌హౌజ్ చౌరస్తావద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి అమ్మవారి బోనాల జాతరకు లాంఛనంగా ప్రారంభిస్తుండడం అనవాయితీ. ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులుగాని,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి గార్లచే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ప్రారంభిస్తుంటారు. ఇక్కడినుంచే జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి చేత ప్రత్యేకంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను తీసుకువచ్చి,అమ్మవారికి సమర్పిస్తుంటారు. వారంలో రెండు రోజుల చొప్పున తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులు అమ్మవారికి బోనంను సమర్పిస్తారని ఆలయ ఈ.ఓ. సి.వసంత,ఉత్సవ కమిటీ తాత్కలిక చైర్మన్ కె. చంటిబాబులు పేర్కొన్నారు. ఇక్కడి అమ్మవారి బోనాల ఉత్సవాలకు తిలకించేందుకు జంట నగరాలతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలనుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేకంగా సాక,బోనాలను సమర్పించి,తమ మొక్కుబడులను తీర్చుకుంటారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండ పూర్తి ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని,అమ్మవారి బోనాల సందర్భంగా శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా భారీ ఏత్తున సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. ఆధ్వర్యంలో భారీగా పోలీసు బలగాలను గోల్కొండ కోట పరిసరాల్లో రంగంలోకి దింపి శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు



## ఎమర్జెన్సీలో రాక్షస రాజ్యమేలిన కాంగ్రెస్

### -భరత్ గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎమర్జెన్సీ 1975లో నాటి యువనాయకుడిగా ఉన్న వెంకటరమణిని అరెస్టు చేయడం చివరగా 1976 జనవరి 26న సత్యాగ్రహం చేసిన సందర్భంలో మీసా చట్టం కింద అరెస్టు చేసి 6 నెలలు ముషీరాబాద్ జైలులో ఉంచడం జరిగింది. వారిని ఈ రోజు బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ మరియు శ్యాంసుందర్ గౌడ్ రవి ప్రసాద్ గౌడ్ మార్యదపూర్వకంగా కలిసారు. అనంతరం విజయ్ కుమార్ గదిరేజ రామచంద్ర రావు సద్గుణ చారి లకు కూడా శాలువాతో సత్కరించారు. ఎందరో సంఘ పరివార్ కార్యకర్తలు చిన్నతనంలోనే రకరకాల నిరసన కార్యక్రమాల ద్వారా నియంతృత్వ వ్యవస్థను ప్రశ్నిస్తూ మారుపేర్లతో ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థవంతంగా వ్యతిరేకించడం లో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు విజయవంతమైనాయని భరత్ గౌడ్ తెలిపారు. సంఘ పరివార్ శక్తుల కారణంగా 1977 లో నియంతృత్వ సారథి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులా భారత ప్రజానీకం బుద్ధి చెప్పడం జరిగినదని నగర బీజేపీ మాజీ అధ్యక్షుడు వెంకటరమణి తెలిపారు. ఈ రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు భరత్ గౌడ్ బౌద్ధనగర్‌లో వెంకటరమణి నివాసానికి వెళ్లి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, నాగేష్ రెడ్డి, హరి, ప్రభు గుప్త, శ్యాంసుందర్, సాయి ప్రసాద్ గౌడ్, పోచయ్య, యాదవ్, రమేష్, యుద్ధవీర్, వెంకటేష్ గౌడ్, శారదా మల్లేష్, దత్తు, బద్రి, ప్రకాష్ గౌడ్, రామ్ రెడ్డి, హరినాథ్ నాయి, తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు రెడ్ క్రాస్ చేయూతనివ్వాలి

### -కలెక్టర్ దాసరి హరిచందన



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలకు రెడ్ క్రాస్ సొసైటీ చేయూతనివ్వాలి.అందులోని పేద విద్యార్థుల చదువుకు తోడ్పాటునిచ్చి అండగా నిలవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ భీంరెడ్డి,యూత్ కన్వీనర్ మణిదీప్ కలెక్టరును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టరుతో పలు అంశాలపై చర్చించారు.కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సభ్యులు కలెక్టరేట్లో అవసరమైతే డొనేషన్ బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.దాని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.బోనాల సందర్భంగా జరిగే వేడుకల్లో వాలంటీర్లను నియమించడంలో అధికారులకు సహకరించాలని సూచించారు.ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు సహాయం అందించేందుకు వాలంటీర్లు పని చేసేలా చూడాలన్నారు.అనంతరం భీంరెడ్డి, మణిదీప్ మాట్లాడుతూ కలెక్టర్ సూచనల మేరకు బోనాల ఉత్సవాల్లో వాలంటరీ వ్యవస్థను ఏర్పాటుచేసి తమ సేవలను అందిస్తామన్నారు.అదేవిధంగా డొనేషన్ బాక్స్ ఏర్పాటుచేసి దాని ద్వారా వచ్చే విరాళాలతో ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి,విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందించేందుకు పని చేస్తామన్నారు.ప్రజా సేవలో రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ● ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : బిసి రిజర్వేషన్ కు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పార్టీల వారీగా రిజర్వేషన్ కాదు... చట్టబద్ధంగా కావాలని అన్నారు. బిల్లు ఆమోదిస్తే సరిపోదని, పార్లమెంట్ లో ఆమోదం తెలిపే లా కేంద్రం పై ఒత్తిడి తేవాలని తాను అసెంబ్లీలో ప్రభుత్వానికి స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రిజర్వేషన్ పెంపు కోసం ఎంతో కాలం గా బిసి వర్గాలు ఎదురు చూస్తున్నాయని, చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం మోండా డివిజన్ లోని బండిమెట్, సెకండ్ బజార్, మారుతి వీధి, సజన్ లాల్ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పాదయాత్రగా తిరిగి పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పలు ప్రాంతాలలో మంజూరైన అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. మరికొన్ని ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ను కోరగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో పలు ప్రాంతాలలో పర్యటించినట్లు తెలిపారు. వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డిసి డాకు నాయక్, ఈఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ జిఎం వినోద్, డీజీఎం ఆశిష్, ఎలెక్ట్రికల్ ఏడిఈ దుర్గాప్రసాద్, మోండా డివిజన్ ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మహేష్ యాదవ్, సత్యనారాయణ, జయరాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ప్రాజెక్టుయే

**ఎమ్మెల్యే టి. రాజాసింగ్**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాళేశ్వరం ప్రాజెక్టులో చోటుచేసుకున్న అవినీతిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బట్ట బయలు చేయడంతో ఒక్కసారిగా బి.ఆర్.ఎస్. నాయకుల్లో భయం నెలకొని,బి.జె.పి.పార్టీమీద బురదచల్లుతుందని,కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి చోటుచేసుకున్న విషయం ముమ్మాటికి నిజమని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా జారీ చేసిన ఓ ప్రకటనలో ఆరోపించారు. భారత ప్రధాని నరేంద్ర మోడిసైతం కాళేశ్వరం ప్రాజెక్టును బి.ఆర్.ఎస్. పార్టీ ఏ.టి.ఎం. మాదిరిగా వాడుకున్నదని,ఈ విషయం వాస్తవం కాదా అని ఆయన ప్రత్యేకంగా బి.ఆర్.ఎస్. నేతలను ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై భారత ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా,బి.జె.పి. జాతీయ అధ్యక్షులు జె.పి,నడ్డాలు చెప్పిన మాటలకు తాను పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు. బి.ఆర్.ఎస్. నేతల వైఖరీ చూస్తుంటే ఉల్‌టా చోర్ కోత్వాల్ దాటా అనే సామెత మాదిరిగా ఉందని, కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 38 కోట్లతో పూర్తి అయ్యే ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో రూ. 1.20 లక్షల కోట్లు పెంచి,బి.ఆర్.ఎస్. నేతలు తమ జేబులను నింపుకున్నారని ఆయన ఏద్దేవా చేశారు. నాడు స్వయంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు కెసిఆర్ యే ఇంజనీర్‌గా అవతారం ఏత్తి,ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు ప్రకటించుకున్నాడని,తండ్రి బాటలోనే తనయుడు ఎన్‌డిఎస్‌ఏ కంటే తాను తెలివైన మేధావిగా ప్రవర్తించడం ఎంతో సిగ్గుచేటని ఆయన విమర్శించారు. నిజంగా కె.సి.ఆర్.,కెటి.ఆర్.లు సుద్ధపూసలైతే వారే స్వయంగా కాళేశ్వరంపై సి.బి.ఐ.చేత తగిన విచారణ చేపట్టాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చే సి,తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జరుగుతున్న విచారణ నత్త నడకగా కొనసాగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సి.బి.ఐ.కి అప్పగించి,తగిన విచారణకు ఆదేశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సి.బి.ఐ.చేత విచారణ జరిపించకపోతే, కాంగ్రెస్,బి.ఆర్.ఎస్. పార్టీలు చీకటి ఒప్పందం కుదుర్చుకుని, దాగుడుమూతలు ఆడుతున్నట్లు తేటతెల్లం అవుతుందని ఆయన చెప్పారు.

# ఎమ్మెల్యే వివేక్‌ని కలిసిన మున్నూరుకాపు రాష్ట్ర, జిల్లా సభ్యులు



కొంపల్లి, మేజర్ న్యూస్: కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బుధవారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బోరుబావి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంట సిద్ధిరాములు, జంగిటి రవి, మీడియా సెక్రెటరీ – సాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పందిరి యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి అప్పాల శేఖర్, రాష్ట్ర కమిటీ మెంబర్ సీహెచ్. శ్రీనివాస్, ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు నాగరాజు, గ్రామ ప్రెసిడెంట్ మంత్రి రఘు, గ్రామ కమిటీ సభ్యులు హనుమంతు జనార్ధన్, గ్రామ ప్రధాన కార్యదర్శి చర్మ శ్రీకాంత్, షాపూర్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు చంద్రగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డా.పైడి లక్ష్మయ్య, డా.పీఎల్ సంజీవరెడ్డి స్మారక పురస్కారాల ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃరసమయి డా.పైడి లక్ష్మయ్య ట్రస్టు ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. కేవీ చౌదరి–రిటైర్డ్ ఐఆర్ఎస్, మంతెన వెంకట రామరాజు –వసుధ ఫౌండేషన్ ఛైర్మన్, నామా చంద్రబాబు నాయుడు –సంగీతం, డా.శరత్ జ్యోత్స్నారాణి–రచయిత్రి సత్కారం పొందిన వారిలో ఉన్నారు. డా.పైడిలక్ష్మయ్య ,డా.పీఎల్ సంజీవరెడ్డి స్మారక పురస్కారాలను వీరికి ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. పద్మభూషణ్ కే.పద్మనాభయ్య, ఎం.నరసింహప్ప(ఇన్‌కంటాక్స్, విశ్రాంత ఛీఫ్ కమిషినర్), పద్మశ్రీ డా.ఏఎస్ నారాయణ ప్రముఖవైద్యులు అతిథులుగా హాజరయ్యారు.రసమయి అధ్యక్షులు డా.ఎంకే రాము, సందీప్ పైడి,జే.నరసింహరావు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. కళారత్న ఎంకే ఆర్ ఆశాలత వ్యాఖ్యానం అందించారు. నంద మూరి నవోదయం–సంగీత నృత్యోత్సవం జరిగింది.నృత్యగురువు రేణుకాప్రభాకర్ ,వై.సుమలత–నృత్యదర్శకులుగా వ్యవహరించారు. నృత్యకారులు వీరే–భావ జ్ఞ, దేవిక, దీపిక, వైష్ణవి, గీతిక, రితిక,అశ్వితి, శ్రేయ, ప్రణతి,లిఖిత,దియన్షి, రోహిత, ఆకాంక్ష,రజని,సహస్ర, శాన్వి,రూప –సంగీత నృత్యోత్సవంలో పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కల్యాణోత్సవాలకు బడ్జెట్ కేటాయింపు

## -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను కేటాయించిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఎల్లమ్మ దేవస్థానాన్ని బుధవారం సందర్శించిన ఆమె ఎల్లమ్మ, పోచమ్మ దేవతలను దర్శించుకుని పూజలు చేయించారు.భక్తులతో ముచ్చటించి క్యూలైన్ల పరిస్థితిని గురించి తెలుసుకున్నారు.ఆలయ ప్రధాన పూజారులతో సమావేశమై పూజా విధానాలపై చర్చించారు.అనంతరం ప్రభుత్వ అధికారులకు ఏర్పాట్ల విషయమై పలు సూచనలను చేశారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ పద్మశాలీలు అమ్మవారికి కల్యాణానికి నేస్తున్న చీరను స్వయంగా చూడడం ఆనందాన్ని కలిగించిందన్నారు.వారి నైపుణ్యానికి,అమ్మవారి పట్ల భక్తికి అభినందించారు.కల్యాణంలో పాల్గొనే భక్తుల ఇచ్చే టిక్కెట్లు,దాతల పాస్ లపై ప్రత్యేక దృష్టి పెట్టేలని అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, మగ్గం జయరాజ్,మిర్యాల నవీన్ రాజ్, కొమ్ము రవీందర్,శ్రీనివాస్ రెడ్డి,గోదాస్ నవీన్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

## బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు - ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బోనాల జాతరకు 20 కోట్ల నిధులు విడుదల

**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ శాంతులతో, ఆయురోగ్యాలతో ఉండాలి రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా తల్లి దీవెనలు ఉండాలి**

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : బోనాల ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆషాడ మాసం బోనాల ఉత్సవాలతో రాష్ట్రంలో పండుగ వాతావరణం మొదలవుతుందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో బోనాల సందడి నెలకొంటుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ శాంతులతో, ఆయురోగ్యాలతో జీవించాలని రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా తల్లి దీవెనలు ఉండాలని సిఎం ఆకాంక్షించారు. జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు బోనాల ఉత్సవాల ఏర్పాట్లు, భక్తుల సదుపాయాల కోసం 20 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# "యాదవుల ఆత్మగౌరవ సభ" ను జయప్రదం చేద్దాం

● యాదవులకు మంత్రివర్గంలో వెంటనే స్థానం కల్పించాలి ● యాదవుల జన దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలి ● రెండో దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలి ● యాదవ కార్పొరేషన్ కు 10వేల కోట్ల రూపాయలు కేటాయించాలి ● స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయాలి ● రాజారాం యాదవ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలో, రాష్ట్రంలో ఎంతో గొప్ప చరిత్ర, సంస్కృతి కలిగివున్న యాదవులకు మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం అత్యంత దుర్మార్గమని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ను యాదవ సంఘాల జేఏసీ నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల పాలన, కుటుంబ పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు ముఖ్యంగా యాదవులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో యాదవులకు మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా అనేక అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవులతోపాటు గతంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గంతోపాటు ఎంబీసీలకు కూడా మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. మరోవైపు ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర జరగబోయే యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు, సంఘాలకు అతీతంగా జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి అయిలబోయిన రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 53% ఓట్లేసి అండగా నిలబడిన యాదవులకు కాంగ్రెస్ పార్టీ సరియైన ప్రాతినిధ్యం కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసి యాదవులకు మంత్రి పదవితో పాటు నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల్లోనూ సముచిత ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు నమ్మి ఓట్లేసిన యాదవులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఆరోపించారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి లబ్ధిదారుల ఖాతాల్లో రెండు లక్షల రూపాయలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయంగా తమకు రావలసిన వాటా ఇవ్వకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యాదవులు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా యాదవుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లొడంగి గోవర్ధన్ కోరారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు యాదవుల డిమాండ్స్ పై స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని కలిసి తమ ఆందోళనను వ్యక్తం చేస్తామని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ అన్నారు. ఈనెల 30న హైదరాబాది ఇందిరాపార్క్ ధర్నా చౌక్ దగ్గర తలపెట్టిన యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు సంఘాలకు అతీతంగా దిగ్విజయం చేయాలని మేకల కృష్ణ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్, తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గంగుల మధు యాదవ్, యాదవ్ మలేష్ యాదవ్, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసుకే యాదవ్, శ్రీశైలం యాదవ్ , యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు గుడిగె శ్రీనివాస్ యాదవ్, కుందేలు శంకర్ యాదవ్, బైకానీ శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రామంతపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి ని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు ప్లేట్ల ను తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు. బుధవారం మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు చేయూత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.రాగిడి లక్ష్మారెడ్డి,బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లను దత్తత తీసుకొని ,పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజ ేస్తున్నట్లు తెలిపారు. అలాగే క్రీడా సామాగ్రి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై



చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గంధం నాగేశ్వరరావు, జహంగీర్, బోసాని పవన్, వంజరి సంతోష్, కిట్టు, ఆనంద్ యాదవ్, రాజు, వంశీ, ఉద్యమకారులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మంగళవారం తన కార్యాలయంనుంచి జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వన మహోత్సవం, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం,ఏరువుల లభ్యత, ఆయిల్ పామ్ విస్తరణ,భూ భారతి,సీజనల్ వ్యాధులు,టి.బి. ముక్త భారత్,వైద్య కళాశాలల అవసరాలు మొదలైన వాటి పురోగతిని సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ళ పురోగతిని సమీక్షించి, మంజూరు ప్రక్రియను జారీ చేయాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. మంజూరు చేయబడిన అన్ని ఇళ్ళ పనులను వెంటనే ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి, ఇన్‌ఛార్జ్ డి.ఆర్.ఓ. శ్రీధర్,డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, హౌజింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దొంగలను పట్టుకున్న పోలీసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ద్విచక్ర వాహన దొంగల ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 25 లక్షల విలువ చేసే 15 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు, ఈ సందర్భంగా బుధవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదాపూర్ జోన్ అడిషనల్ డిసిపి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, నల్గొండ వేణు, గంగాధర్ లు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. చదువుకు మధ్యలోనే ఆపేసి ఈ నలుగురు తమ విలాసవంతమైన జీవితాలకు సరిపడా డబ్బు సంపాదించటానికి ద్విచక్ర వాహన దొంగతనాలను ఎంచుకున్నారు.మద్యానికి బానిసలైన ఈ నలుగురు సభ్యుల ముఠా నగరంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేయని ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్కువ ధరకు అమ్మి ఆ డబ్బుతో జల్సాలు చేస్తుంటారని పోలీసులు తెలిపారు. నగరంలోని బేగంపేట్,కె పి హెచ్ పి , చందానగర్,మాదాపూర్ మియాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ నెల 10 న మియాపూర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఓ బైక్ చోరి పై వచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి ఈ నలుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాల చిట్టా బయటపడింది. వరుస ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మియాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, డిఐ రమేష్ నాయుడును క్రైమ్ సిబ్బందిని డీసీపీ ఉదయ్ కుమార్ మియాపూర్ ఎసిపి శ్రీనివాస్ కుమార్ అభినందించారు.

## సేవలాల్ సేన రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభావత్ రామచంద్రనాయక్ చౌహాన్**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సేవాలాల్ సేన సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 28 , 29వ తేదీలలో హైదరాబాద్ లో ఉప్పల్, రామంతపురం, ప్రగతి నగర్ లో జరిగే సేవాలాల్ సేన రాష్ట్ర స్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన కార్యదర్శి రామచంద్రనాయక్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సేవాలాల్ రాష్ట్ర కార్యాలయం నుండి ఆయన మాట్లాడుతూ గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని, ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని దానికి అనుగుణంగా సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సేవాలాల్ సేన రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల్లో సేవాలాల్ సేన సైనికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం విజ్ఞప్తి చేశారు.

## సుల్తాన్ ఉల్ ఉలూమ్ జూనియర్ కాలేజీలో యాంటీ డ్రగ్ ఆవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించిన హెచ్-ఎన్.ఈ.డబ్ల్యు. పోలీసులు










సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః హైదరాబాద్ నార్కొటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-ఎన్ఈడబ్లు) ఆధ్వర్యంలో బంజారహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ జూనియర్ కాలేజీలో మంగళవారం యాంటీ డ్రగ్ ఆవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మహామ్మారిపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని,డ్రగ్ ఫ్రీ లైఫ్ స్టయిల్‌గా మార్చేందుకు విద్యార్థులందరు తమవంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు, కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కోనేరు అనుపమ, ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి,పోలీస్ సిబ్బంది,ఫోరం జాయింట్ సెక్రెటరి కె.జిఎస్.ఎస్. శ్రీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ జి. సత్యనారాయణతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.